


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 194 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | సోమవారం 06 ఏప్రియల్ 2026 | పేజీలు : 12 | వెల : 2/-


# మెట్రో బస్సా.. నరక రథమా!




- గాలికి భద్రతా ప్రమాణాలు.. ప్రయాణికులతో ఆర్టీసీ చెలగాటం
- 'సురక్షిత ప్రయాణం' నినాదాలకే పరిమితం
- కాకినాడ - విశాఖ ప్రయాణంలో ఓ కుటుంబం నరకయాతన
- కుదిపేస్తున్న సీట్లు.. పగిలిపోతున్న నడుములు
- "ఏసీ కార్లు దిగి ఆర్టీసీ బస్సులెక్కితే వాస్తవాలు తెలుస్తాయి"
- అధికారులకు ప్రయాణికుల సవాల్




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

"సురక్షిత ప్రయాణం - ఆర్టీసీ లక్ష్యం" అని బస్టాండ్లలో బోర్డులు పెట్టడమే తప్ప.. ఆచరణలో మాత్రం ప్రయాణికుల ప్రాణాలతో అధికారులు చెలగాట మాడుతున్నారు. కనీస సౌకర్యాలు లేని డొక్కు బస్సులను రోడ్డెక్కించి ప్రజలకు నరకం చూపిస్తున్నారు. తాజాగా కాకినాడ నుంచి విశాఖపట్నం వెళ్లిన ఓ మెట్రో బస్సు ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. బస్సులోని అధ్వాన్నపు సీట్లు, డ్రైవర్ నిర్లక్ష్యపు డ్రైవింగ్ అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నాయి.

**సీట్లా..? శిక్షా..?**

ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఓ కుటుంబం చిన్న పిల్లాడితో కలిసి విశాఖ వెళ్లేందుకు మెట్రో బస్సు ఎక్కింది. టికెట్ తీసుకుని కూర్చున్నాక వారికి అసలు శిక్ష మొదలైంది. బస్సులోని సీట్లు దారుణంగా దెబ్బతిని ఉండటంతో కనీసం ఐదు నిమిషాలు కూడా స్థిరంగా ఒకేచోట కూర్చోలేని దుస్థితి. బస్సు కుదుపులకు చిన్నపిల్లలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**గాలికి భద్రత.. డ్రైవర్ ఇష్టారాజ్యం!**

ఒకవైపు కూర్చోవడానికి సరైన సీట్లు లేక నరకం అనుభవిస్తుంటే.. మరోవైపు బస్సు డ్రైవర్ అత్యంత నిర్లక్ష్యంగా, వేగంగా బస్సును నడపడం ప్రయాణికులను మరింత భయాందోళనలకు గురిచేసింది. బస్సులో కనీస భద్రతా ప్రమాణాలు లేకపోవడంతో బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగించాల్సి వచ్చింది.

**అధికారులకిదే మా సవాల్!**

తీవ్ర అసౌకర్యానికి గురైన ఆ కుటుంబ పెద్ద ఆర్టీసీ మిగతా .. 2లో..

జడ్జీలకే రక్షణ

# కల్పించలేకపోయారు

## బెంగాల్ ప్రభుత్వంపై ప్రధాని మోదీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల న్యాయాధికారులను ఘెరావ్ చేసిన ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అధికార తృణ మూల్ కాంగ్రెస్‌పై మండిపడిన ఆయన.. ప్రభుత్వం 'మహా జంగల్‌రాజ్'గా మారిందన్నారు. కూచ్ బెహార్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన.. రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడితప్పాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జడ్జీలకే రక్షణ కల్పించలేకపోయిందని.. ఇక సాధారణ ప్రజలకు ఏం రక్షణ కల్పిస్తుందని విమర్శించారు. "మాల్దాలో జరిగిన ఘటన తృణమూల్ మిగతా .. 2లో..

# జలసంధిని తెరవండి.. లేదంటే..

## ఇరాన్‌పై తీవ్ర వ్యాఖ్యలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్ జలసంధిని తక్షణమే తెరవాలని హెచ్చరించారు. లేదంటే మరో రెండు రోజుల్లో విద్యుత్ ప్లాంట్లు, వంతెనలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తామని, తీవ్ర పర్యవసానాలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో ఇరాన్‌పై తీవ్ర పదజాలంతో మండిపడ్డారు.

**ఇరాన్ గగనతలంపై ఏడు గంటలు ఉండి..!**

తీవ్రంగా గాయపడిన తమ ఎఫ్-15 యుద్ధ విమాన సిబ్బందిని ఇరాన్‌లోని పర్వత ప్రాంతాల నుంచి రక్షించామని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. పగటిపూటే.. దాదాపు ఏడు గంటలపాటు శ్రమించి ఈ రెస్క్యూ ఆపరేషన్ చేశామన్నారు. పౌరులకు, విమానాలకు ఎక్కువ ప్రమాదం ఉండే ఇలాంటి ఆపరేషన్ చాలా అరుదని చెప్పారు.

భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ చోరీకి

# వైకాపా ప్రయత్నం

మంత్రి కొండపల్లి



**విశాఖ, విశ్వం వాయిస్ న్యూస్ :** భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ చోరీకి వైకాపా ప్రయత్నం చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విమర్శించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ఎవరి హయాంలో కార్యరూపం దాల్చిందో బొత్సకు తెలుసన్నారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భోగాపురం ఎయిర్ పోర్టుకు కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు హయాంలో భూమిపూజ జరిగిందని, అప్పుడే 2,600 ఎకరాలు భూసేకరణ చేసి పనులు మొదలుపెట్టారని అన్నారు. "వైకాపా ప్రభుత్వ హయాంలో ఎన్ని ఎకరాలు మిగతా .. 2లో..

# నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** నీటి సంరక్షణ - జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టనుంది. సోమవారం తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో జరిగే కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో యాక్షన్ ప్లాన్‌పై రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. నీటి పారుదల, అటవీ, పంచాయతీరాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల సమన్వయంతో 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనుల గుర్తింపు కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలని, ఏప్రిల్ 21 నుంచి జులై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలని ఆదేశించారు. జులై 10 నుంచి 14 వరకు.. పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సూచించారు. సాగునీటి సంఘాలే కేంద్రీకృతంగా ఈ కార్యక్రమాలు అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలు అప్పగించారు. వేసవికి ముందు 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల లోతులో భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం మిగతా .. 2లో..

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా

# గవర్నర్ అబ్దుల్ నజీర్ ఘన నివాళి



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ఆదివారం లోక్‌భవన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు అని, సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారని అన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా బాబు జగ్జీవన్ రామ్ హరిత విప్లవానికి నాంది పలికారని, దీనివల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని గవర్నర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ సంయుక్త కార్యదర్శి పి.ఎస్. సూర్య ప్రకాష్, లోక్‌భవన్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

అమరావతిపై కడుపు మంటతోనే

# జగన్ కొత్త నాటకం

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతితో పాటు సీఆర్‌డీఏ పరిధి మొత్తం అభివృద్ధి జరుగుతుందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. జగన్ 3 ముక్కలాట నాటకం అయిపోయిందని.. మావిగన్ మొదలైందని ఎద్దేవా చేశారు. స్పష్టంగా జీవో ఇచ్చినా.. సరిగా చూడకుండా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. సీఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నం చేశారా.. లేదా? అని నిలదీశారు. వైకాపా హయాంలో ఏపీసీఆర్‌డీఏ అక్కర్లేదని జగన్ బిల్లు ఎందుకు పెట్టారన్నారు. "జగన్ ఎన్ని మిగతా .. 2లో..

క్షమాపణలు చెప్పినా..

# ఆయన్ను వదిలిపెట్టం

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ క్షమాపణలు కోరినా.. ఆయన్ను వదిలిపెట్టబోమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అస్సాంలోని బిశ్వనాథ్ చరియాలీలో నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ పాల్గొని ప్రసంగించారు. హిమంతను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా అభివర్ణించారు. "అస్సాంకు చెందిన దివంగత గాయకుడు జుబిన్ గార్గ్.. రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారు. ఆయన ఎవరితోనూ దురుసుగా మిగతా .. 2లో..

రాజధానిపై వైకాపాకు స్పష్టత లేదు..

# మావిగన్ అంటే నవ్వుతున్నారు : ఎంపీ వేమిరెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. "కృష్ణాపురం వద్ద తమిళనాడు మత్స్యకారులు 4 బోట్లు తీసుకెళ్లారు. మన మత్స్య సంపద తీసుకుపోతున్నారని జాలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు రెండు బోట్లు మిగతా .. 2లో..

మాకివ్వాల్సిన క్షిపణులు..

# ఇరాన్‌పై వాడుతున్నారు : జెలెన్‌స్కీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమాసియాలో యుద్ధం వల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు తమకు అమెరికా నుంచి అందిన సైనిక, ఆయుధ సరఫరాను ఆ యుద్ధం కారణంగా తగ్గించి.. వాటిని ఇజ్రాయెల్‌కు మళ్లిస్తున్నారని అన్నారు. ఈ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే అగ్రరాజ్యం నుంచి తమకు వస్తున్న మద్దతు భవిష్యత్తులో మరింత మిగతా .. 2లో..

క్రీడల్లో తెలంగాణను దేశానికే

# ఆదర్శంగా నిలుపుతాం

## తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ స్థాయిలో పోలీసులకు పోటీలు నిర్వహించడం సంతోషకరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 'ఆల్ ఇండియా పోలీసు ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్' ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉన్న 34 పోలీసు విభాగాలు ఇందులో పాల్గొన్నాయన్నారు. ఈ టోర్నీకి బీఎన్ మల్లిక్ పేరు పెట్టడం చాలా గొప్ప నిర్ణయమని చెప్పారు. పోలీసు స్పైగా బీఎన్ మల్లిక్ దేశానికి గొప్ప సేవలు అందించారని తెలిపారు. "ఒలింపిక్స్ పతకాల గెలుపులో మనం చాలా చిన్న దేశాలకంటే వెనుకబడి ఉన్నాం. దేశంలో యువతకు సరైన మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# మెట్రో బస్సా.. నరక రథమా!

అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. "మేము డబ్బులు చెల్లిస్తున్నది ఈ నరకం అనుభవించడానికా? అధికారులు ఏసీ గదులు, ఏసీ కార్లకే పరిమితం కాకుండా.. ఒక్కసారి ఆ కార్లు దిగి, ఇలాంటి బస్సుల్లో ప్రయాణిస్తే... మైళ్ల కొద్దీ దూరం ప్రయాణించే సామాన్యుడి వెన్నెముక ఎంతలా దెబ్బతింటుందో వారికి ప్రాక్టికల్ గా తెలుస్తుంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**నిద్రమత్తు వీడాలి.. మార్పులు చేయాలి**

ప్రజల కష్టార్జితంతో నడుస్తున్న ఆర్టీసీలో ఈ నిర్లక్ష్యం తగదు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే తుక్కు బస్సులను డిపోలకే పరిమితం చేయాలి. సీట్లను ఆధునీకీకరించి, భద్రతా ప్రమాణాలు పెంచాలి. ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపైనే ఉందని ప్రయాణికులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

### జడ్జీలకే రక్షణ

# కల్పించలేకపోయారు

కాంగ్రెస్ మహా జంగల్ రాజ్‌ను ప్రతిబింబిస్తోంది. ఏ రాజ్యాంగ వ్యవస్థ ప్రాముఖ్యతను టీఎంసీ ప్రభుత్వం గుర్తించదు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం దాడికి గురవుతోంది. ఇక్కడ పరిస్థితి ఎలా ఉందంటే.. చివరకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది" అని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. ఇలాంటి ప్రజలకు రక్షణ కల్పిస్తుందని ప్రభుత్వం బెంగాల్ నుంచి ఆశించలేమన్నారు. మాల్దాలో ఇటీవల ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో పాల్గొన్న ఏడుగురు జడ్జీలను.. జాబితాలో పేర్లు గల్లంతైన కొందరు స్థానికులు ఘెరావ్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించి ఎంఐఎం పార్టీకి చెందిన ఒక వ్యక్తిని బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు ఇదే ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ కూడా విచారణ చేపడుతోంది.

### మాకివ్వాల్సిన క్షిపణులు..

# ఇరాన్‌పై వాడుతున్నారు : జెలెన్‌స్కీ

తగ్గే అవకాశం ఉందన్నారు. రష్యా ప్రయోగిస్తున్న బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోవడానికి ఇన్నాళ్లు తాము అమెరికా సరఫరా చేసే పేట్రియాట్ వైమానిక రక్షణ వ్యవస్థలను ఉపయోగించామన్నారు. ఇప్పుడు వాటి సరఫరా నిలిచిపోవడంతో యుద్ధంలో తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. తమ ఆయుధ నిల్వలు రోజురోజుకు తగ్గిపోతున్నాయని జెలెన్‌స్కీ వాపోయారు. కొద్ది కాలంగా అమెరికా మద్దతు తగ్గుతుండడంతో స్వదేశీ డ్రోన్ల తయారీని పెంచామన్నారు. కాగా డ్రోన్లు, క్షిపణుల ఉత్పత్తికి అంతరాయం కలిగించడానికి రష్యా తమ ఇంధన నిల్వలను టార్గెట్ చేయడం ఇబ్బందికరంగా మారిందన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడడంతో మిత్ర దేశాల నుంచి కూడా ఎటువంటి సహాయం అందట్లేదన్నారు. మరోవైపు యుద్ధం ముగింపునకు అమెరికా మధ్యవర్తిత్వంతో జరుగుతున్న చర్చల్లోనూ పురోగతి కనిపించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే అదునుగా తీసుకొని రష్యా తమపై దాడులను మరింత తీవ్రం చేస్తోందన్నారు. పశ్చిమాసియా యుద్ధం వల్ల రష్యా ఆర్థికంగా ప్రయోజనం పొందుతోందని జెలెన్‌స్కీ ఆరోపించారు. ఇరాన్ హర్మూజ్‌ను మూసివేయడంతో ప్రపంచ దేశాలు మళ్లీ రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్నాయన్నారు. దీంతో మాస్కో తమ సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసుకుంటుందన్నారు. ఇరాన్ ప్రయోగిస్తున్న డ్రోన్లను ఎదుర్కోవడానికి తమ సైనిక నిపుణులు గల్ఫ్ దేశాలకు సాయం చేస్తున్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. తద్వారా ఆయా దేశాలు తమవద్ద ఉన్న యాంటీ-బాలిస్టిక్ క్షిపణులను తమకు సరఫరా చేసే అవకాశం ఉందన్నారు.

### భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ చోరీకి

# వైకాపా ప్రయత్నం

భూసేకరణ చేశారో స్పష్టం చేయాలి. వారు చేసిన 300 ఎకరాల భూసేకరణకు ఇప్పటికీ న్యాయం చేయలేదు. ఆ నిర్వాసితులకు న్యాయం చేసే ప్రక్రియను కూటమి ప్రభుత్వం చేస్తోంది. ఎర్రబస్సు రాని చోటుకు ఎయిర్‌బస్ ఎందుకు అన్న జగన్ మాటలు ఎవరూ మర్చిపోలేదు. భావనపాడు పేరిట పోర్టు శంకుస్థాపన చేసింది చంద్రబాబు.. దాని పేరు కూడా మార్చి మూలపేట పోర్టుగా క్రెడిట్ తమ ఖాతాలో వేసుకోవాలనుకుంటున్నారు. ప్రజలకు అన్నీ తెలుసు. ఇప్పటికైనా వైకాపా వైఖరి మారితే మంచిది" అని హితవు పలికారు.

### అమరావతిపై కడుపు మంటతోనే

# జగన్ కొత్త నాటకం

నాటకాలాడినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. అమరావతిపై ఉన్న కడుపు మంటతోనే కొత్త నాటకం ఆడుతున్నారు. కొత్త పేర్లు తీసుకొచ్చిన జగన్‌ను చూసి.. ప్రజలు నవ్వుకుంటున్నారు. సీఆర్‌డీఏ మ్యాప్ చూస్తే చంద్రబాబు విజన్ ఏంటో అర్థమవుతుంది" అని పట్టాభి అన్నారు.

**అవినీతి, దోపిడీ జగన్‌కు రెండు కళ్లు: ప్రత్తిపాటి**

అవినీతి, దోపిడీ జగన్‌కు రెండు కళ్లు అని తెదేపా నేత ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ ముఠా తీరు మారలేదని విమర్శించారు. రాజధానిపై జగన్ చిమ్మే ప్రతి విషపు బొట్టు.. ఆయన పతనానికే అన్నారు. అమరావతిని బలపరిస్తేనే ప్రజల్లో ఉంటారని వైకాపా గ్రహించాలన్నారు.

# నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

చేశారు. ఫీడర్ ఛానెళ్లను క్లియర్ చేయడం సహా.. పూడికతీత పనులు చేపట్టాలన్నారు. గుర్రపు డెక్క తొలగించాలని.. చెరువులు, కాల్వలను క్లియర్ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అవసరమైన మేరకు చెక్ డ్యామ్‌లను రిపేర్లు చేయాలని.. కొత్త స్ట్రక్చర్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. సాగునీటి సంఘాలు వాటర్ బడ్జెట్ తయారు చేసుకోవాలని సూచించారు. ప్రజాచైతన్యం, ప్రజల భాగస్వామ్యంతో 100 రోజుల ఉద్యమాన్ని సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

### క్షమాపణలు చెప్పినా..

# ఆయన్ను వదిలిపెట్టం

ప్రవర్తించలేదు. మా పార్టీ భావజాలం కూడా అలాంటిదే. ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే మా సిద్ధాంతం. మేం అధికారంలోకి వస్తే.. జుబిన్ మృతి కేసులో నిందితులను 100 రోజుల్లోగా శిక్షిస్తాం" అని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఆరు సామాజిక వర్గాలకు ఎస్టీ హోదా ఇస్తామని, తేయాకు కూలీలకు రోజుకు రూ.450 చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిమంత నేతృత్వంలోని భాజపా సర్కారు ప్రజల్లో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. హిమంత అవినీతి చిట్టా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా వద్ద ఉందన్నారు. ఇక్కడి ప్రభుత్వాన్ని దిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని, రాష్ట్రాన్ని భాజపా ఏటీఎంలా మార్చేశారని విమర్శించారు. మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని, అప్పుడు హిమంత క్షమాపణలు కోరినా.. ఆయనపై చర్యలు తప్పవని చెప్పారు.

### క్రీడల్లో తెలంగాణను దేశానికే

# ఆదర్శంగా నిలుపుతాం

క్రీడా సదుపాయాలు లేవు. సదుపాయాల కల్పనపై అధ్యయనం కోసం దక్షిణ కొరియాలో పర్యటించాం. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలపాలని నిర్ణయించుకున్నాం. అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. వివిధ క్రీడల్లోని ప్రముఖులను ఇందులో భాగస్వాములను చేశాం. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తోంది. బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించాం. క్రికెటర్ సిరాజ్‌కు రూ.కోటి, ఇంటి స్థలం ఇచ్చి సత్కరించాం.. డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. క్రీడల్లో రాణించాల్సిన యువత మత్తుబారిన పడటం బాధాకరం. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో యువత డ్రగ్స్ బారినపడి జీవితాలు నాశనం చేసుకున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో కూడా డ్రగ్స్ కల్చర్ పెరిగింది. హైదరాబాద్ పోలీసులు సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిలో ముందున్నారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

### రాజధానిపై వైకాపాకు స్పష్టత లేదు..

# మావిగన్ అంటే నవ్వుతున్నారు : ఎంపీ వేమిరెడ్డి

ఇప్పించారు. మరో రెండింటిని తమిళనాడు నుంచి తెప్పించారు. త్వరలో తిరుపతికి ఒకటి, నెల్లూరుకు రెండు, బాపట్లకు ఒక బోటు ఇవ్వనున్నాం. ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు వేటపై నిషేధం ఉంది" అని ఎంపీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

**తెదేపాలోనే కొనసాగుతాం..**

అయోధ్యరామిరెడ్డిని కలిసి తాము చర్చించామన్న వార్తలు అవాస్తవమని.. తాము కూటమి ప్రభుత్వంలో చాలా గౌరవంగా ఉన్నామని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెదేపాలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. రాజధాని అంటే వైకాపాకు స్పష్టత లేదని.. మావిగన్ అంటే నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. మత్స్యకారులకు జగన్ పార్టీ మొదట్నుంచీ ద్రోహం చేస్తూ వచ్చిందని విమర్శించారు.

# న్యాయస్థానాల వల్లే ధర్మస్థానాలు ఏర్పాటు చేయాలి



- పోలీస్ స్టేషన్స్ మాదిరి భద్రతా రక్షణాలయాలు ఏర్పాటు కావాలి
- అవినీతి నిరోధక శాఖ నిబంధనలకు ప్రైవేట్ వీడియో సాక్ష్యాన్ని అనుసంధానం చేయాలి

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపకులు మేడా శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** హక్కులను ,పాలనను అమలు చేయటంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్న కారణంగా పాలనను సంస్కరించుకోవాల్సిన అవసరం వుందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ గుర్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా మేడా మాట్లాడుతూ,ఎంతో క్రమశిక్షణ భాద్యతాయు తమైన పోలీస్ శాఖను ప్రస్తుత కలుషిత రాజకీయ పార్టిల పుణ్యమా అంటు వారి విధులను మరిచిపోయేలా చేసారు. సామజిక భద్రత, పౌరుల భద్రత, శాంతి భద్రతలు మరిచిపోయి ప్రస్తుత పోలీస్ ఆమాత్యుల సేవలకు బానిసలుగా మారిపోతున్నారు. రాజ్యాంగం, చట్టం అనే భాద్యతలను కనీసం అమలు చేయలేని నిశ్శహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. నేడు పోలీస్ స్టేషన్ కు భాదితుడు కన్నా నేరగాడే దైర్యంగా, స్వేచ్ఛగా వెళుతున్నారు. పరువు సంబంధిత నేరాల కోసం పోలీస్ స్టేషన్ మెట్టు కూడా తాకటానికి ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఈ పరిస్థితులకు ప్రధాన కారణాలు నేటి కలుషిత పాలకులేనన్నారు. ఐపిఎస్, ఐఏఎస్ వంటి ఉన్నత అధికారులు సైతం కలుషిత పాలకులకు వంత పాడిన పాపనికి నేడు జైళ్ళలో మగ్గిపోవాల్సి వస్తుందన్నారు . పోలీస్ లకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసే అర్హత ను మాత్రమే కల్పించి నేరపరిశోధనను పోలీస్ శాఖకు సంబంధం లేని ఒక ప్రత్యేక విభాగానికి అనుసంధానం చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని, కొన్ని ప్రత్యేక క్రిమినల్ కేసుల కోసం పోలీస్ స్టేషన్స్ మాదిరి భద్రతా రక్షణాయాలను కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. న్యాయస్థానాల పనితీరులో కూడా పాలనా పరమైన అవకతవకలతో కాలయాపన లేని సత్వర న్యాయాన్ని అందించ లేకపోతున్నారు. అనేక కేసుల్లో నేర పరిశోదన లోపాలు కారణంగా ఖచ్చితమైన తీర్పులు అమలు కావటం లేదన్నారు. సాక్షులకు పోలీస్ స్టేషన్స్ అంటే భయం, న్యాయస్థాన అవరణాల్లో ముద్దాయిలకు, సాక్షులకు పెద్ద తేడా లేని వాతావరణం సాక్షులను అసహనానికి గురి చేస్తుంది. న్యాయం జరుగుతుంది. చట్టం అమలు జరుగుతుంది. బాధితులకు, సాక్షులకు ఖచ్చితమైన భద్రత ఉంటుంది అనే నమ్మకం నేడు లేక పోతుంది. నేరాలు జరుగుతున్నాయి. న్యాయస్థానాల్లో ఖచ్చితమైన నేరస్తుడిని శిక్షించ లేని బలహీన స్థితిలో పోలీస్ యంత్రాంగం ఉంటుంది. పోలీస్ శాఖ ఆదారంగా జరిగే న్యాయస్థాన విచారణలో ఏ నేరం కూడా నిరూపణ కావటం లేదు. కొన్నేళ్లు విచారణ అనంతరం నేరాలను ప్రాసిక్యూషన్ వైఫల్యం కారణంగా కేసులు కొట్టి వేయబడుతున్నాయి. జరిగిన నేరానికి బాధ్యులు ఎవరో కాన రావటం లేదు. కొన్ని అక్రమ కేసుల్లో భాద్యులైన అధికారుల పై చర్యలు ఉండటం లేదు. ప్రస్తుతం అమల్లో వున్న నేరపరిశోధన విధానం, న్యాయస్థాన విచారణ తీరులో కొన్ని మెరుగైన, భద్రత గల సంస్కరణలు తీసుకు రావాల్సిన అవసరం వుందని ప్రభుత్వాలు గుర్తించి తాత్కాలికంగా కొంతకాలం కొంతమంది న్యాయ నిపుణులతో ధర్మ స్థానాలను నియమించి వాటికి చట్ట బద్దత కల్పించాలని, తద్వారా కొంతమేరకు నేరాలను కట్టడి చేయగల పరిస్థితులు వస్తాయని, బాధితులకు సైతం కొంత సత్వర న్యాయం అందించే పరిస్థితులు వుంటాయని ఆయన సూచించారు. అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) పని తీరు అనేక విమర్శలకు వేదికగా ఉంటుందన్నారు. లంచం అడిగితే ఈ మొబైల్ నెంబర్ కు ఫోన్ చేయమని అనేక ప్రభుత్వ కార్యాలయాల ముందు ప్రకటన బోర్డులు ఉంటాయి. ఆ బోర్డుల మూలంగా గాని, ఏసిబి శాఖ మూలంగా గాని అవినీతి రహితంగా పౌర సేవలు అందించటంలో ఈ శాఖ పనితీరు ఉంటుందా ! ఖచ్చితంగా ఉండదు అని ప్రజా విమర్శలు వెలువెత్తు తుంటాయి. పోలీస్, రెవిన్యూ, రిజిస్ట్రేషన్, కార్పొరేషన్, మున్సిపాలిటీ , పంచాయతీ , దేవాదయ ధర్మాదాయ , ఇరిగేషన్ , ప్రభుత్వ ఆసుపత్రులు , మైనింగ్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు , డి ఎమ్ & హెచ్ ఓ , తూనికలు కొలతలు , ఆరోగ్య విభాగం, ఫుడ్ కంట్రోల్, డ్రగ్ కంట్రోల్, అటవీ కేంద్రం ఇలా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో లంచం ఇవ్వనిదే ఏ పౌర సేవ అమలు కావు అనేది జగమెరిగిన యదార్థం కాదా ! కొన్ని ప్రత్యేక కేసుల్లో భాదితులు ఆదారాలతో పిర్యాదులు చేసినా కాలయాపన విధులతో అవినీతి పరులకు మరింత స్వేచ్ఛ కల్పిస్తున్నారు . అవినీతి నిరోధక శాఖ అవినీతిని నియంత్రించటంలో పూర్తిగా వైఫల్యం చెందింది . ప్రభుత్వం ప్రత్యేక అధ్యయనంతో ఏసిబి శాఖలో మెరుగైన మార్పులకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం వుంది . ఏసిబి శాఖను పూర్తిగా పోలీస్ శాఖకు సంబంధం లేని ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి . పౌరులు ఇచ్చే డిజిటల్ , విజివల్, ఆడియో సాక్ష్యాన్ని సైతం పరిగణలోకి తీసుకుని అవినీతి అధికారి , సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకునే విధంగా ప్రస్తుత నిబంధనలను సవరించే విధంగా నూతన సంస్కరణలు అమలు చేయాలి . పౌరులు ఇచ్చే ఖచ్చితమైన సాక్ష్యానికి తగిన పరితోషకంతో పాటుగా ప్రభుత్వ ప్రోత్సాహం వుండే విధంగా ప్రభుత్వ పనితీరు వుంటే సామాజిక భాద్యత, సామాజిక భద్రత ప్రజల్లో పెరుగుతుందన్నారు.

### రాజీవా-రమేషా..

# జోగి కుంటుంబంలో టికెట్ పోరు.. !



వైసీపీ నాయకుడు, ఫైర్ బ్రాండ్ నేత, మాజీ మంత్రి జోగి రమేష్.. కుటుంబంలో రాజకీయ వివాదం ముసురుకుందా? టికెట్ కోసం తండ్రీ కొడుకులు.. వాదులాడుకుంటున్నారా? అంటే.. అవుననే అంటున్నారు వైసీపీ నాయకులు. ఇది కొంత చిత్రంగానే ఉన్నా.. వాస్తవమని తెలుస్తోంది. జోగి రమేష్ వచ్చే ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావించారు. వాస్తవానికి ఆయన తనకు కలిసి వచ్చిన నియోజకవర్గంగా చెబుతున్నారు. గత 2019 ఎన్నికల్లో పెడన నుంచి పోటీ చేసిన జోగి.. విజయం దక్కించుకున్నారు. తర్వాత.. ఎన్నికల్లో ఆయన మైలవరం నుంచి పోటీ చేశారు. అయితే.. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. ప్రస్తుతం వివిధ కేసుల్లో ఆయన చిక్కుకున్న విషయం తెలిసిందే. నకిలీ మద్యం నుంచి అగ్రిగోల్డ్ భూముల వరకు కూడా పలు కేసుల్లో ఆయన ఉన్నారు. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న ఆయన.. వచ్చే ఎన్నికలపై దృష్టి పెట్టారు. అయితే.. గత ఎన్నికల్లోనే తన కుమారుడిని బరిలోకి తీసుకురావాలని అనుకున్నప్పటికీ.. జగన్ అవకాశం ఇవ్వలేదు. దీంతో రమేష్ పోటీ చేశారు. కానీ, వచ్చే ఎన్నికల్లో కూడా ఇదే ఫార్ములా అవలంభిస్తామని ఇటీవల పార్టీ అధినేత చెప్పుకొచ్చారు. అయితే.. ఈ ఫార్ములా ఒక్క జోగికేనా.. మిగిలిన వారికి కూడానా అనేది తెలియాల్సి ఉంది. దీంతో వచ్చే ఎన్నికల్లో ఒక టికెట్టే లభిస్తే.. అది తనకేనని రాజీవ్ పట్టుబడుతున్నారని సమాచారం. అది కూడా మైలవరం అయితే.. తన గెలుపు పక్కా అని రాజీవ్ అంచనా వేసుకుంటున్నారు. కానీ, రమేష్ మాత్రం.. ఈ ఒక్కసారికి తనే పోటీ చేస్తానని.. రెండో టికెట్ ఇస్తే.. నువ్వ పోటీ చేయాలని కుమారుడికి తే ల్చి చెప్పినట్టు సమాచారం. ఈ వ్యవహారంపై ఇంట్లో పెద్ద రచ్చ సాగిందని పార్టీలో గుసగుస వినిపిస్తోంది. అయితే.. దీని వెనుక ఏదైనా వ్యూహం ఉందా? అనే అంశంకూడా చర్చకు దారి తీసింది. ఇంట్లో గొడవ పడితే.. అది వైసీపీ అధినేతకు చేరి.. తమ కుటుంబాన్ని ఓదార్చేందుకు.. సానుభూతి చూపించేందుకు రెండు టికెట్లు ఇచ్చినా ఇచ్చే అవకాశం ఉందన్న వ్యూహంతోనే జోగి ఆయన కుమారుడు ఈ విధమైన రగడకు తెరదీశారన్న చర్చ కూడా సాగుతోంది.



# ఎండమావిగన్...ఆచరణలో ఎప్పుడయ్యేన్ ?

ఎండ మావులను చూసి నీరు ఉందని భ్రమిస్తారు. కానీ నిజానికి అక్కడ ఏమీ ఉండదు, అలాంటివే అనేక ప్రతిపాదనలు వస్తూంటాయి. ఏపీలో ప్రధాన ప్రతిపక్షం వైసీపీ ఒక ప్రతిపాదన అమరావతి రాజధానికి ఆల్టర్నేషన్ గా చేసింది. దానిని ప్లాన్ బీగా చెప్పుకుంటోంది. దానికి మావిగన్ అని పేరు కూడా పెట్టారు. అయితే ప్రత్యర్థులతో పాటు విమర్శలు బుద్ధి జీవులు అంతా అది మావిగన్ కాదు ఎండమావిగన్ అని అంటున్నారు. ఎందుకంటే ఈ ప్రతిపాదన చాలా ఆలస్యంగా వచ్చింది. అంతే కాదు ఇపుడు ఏపీలో ఉన్న పరిస్థితుల్లో దీని సాధ్యాసాధ్యాలు పరిశీలించిన వారు అయ్యేది ఉండదని అంటున్నారు.

**అమరావతిని కదపడం :** మావిగన్ అంటే ఉన్న అమరావతి రాజధాని కదపడమే. అది ఆచరణలో అయ్యేనా అంటే కాదనే చెబుతారు. ఎందుకంటే అమరావతికి ఇపుడు చట్ట బద్ధత అనే రాజ్యాంగ భద్రత ఉంది. అంతే కాదు న్యాయపరమైన రక్షణ కూడా ఉంది. అమరావతి రాజధానిగా ఏపీకి నిర్ణయిస్తూ పార్లమెంట్ ఆమోదించింది. రాష్ట్రపతి రాజ ముద్రతో ఇక రావడమే ఆలస్యం. అది కూడా జరిగి తీరుతుంది. అలాంటి అమరావతిని కదపడం సాధ్యమా అంటే అసాధ్యం అని రాజ్యాంగ నిపుణులు అంటున్నారు.

**వైసీపీ వచ్చినా కూడా :** ఇక రేపటి రోజున ఏపీలో వైసీపీ అధికారం చేపడితే అమరావతికి బదులుగా మావిగన్ అంటూ రాజధాని మార్పు చేయడం సాధ్యమేనా అంటే కాదనే చెబుతారు. ఎలా అంటే పార్లమెంట్ లో మెజారిటీ సభ్యులు విభజన చట్టంలోని సవరణను ఆమోదించాలి. నిన్న అంతా చూశారు, అధికార బీజేపీ విపక్ష కాంగ్రెస్ సహా దేశంలోని అన్ని పార్టీలు అమరావతికి జై కొట్టాయి. మళ్లీ అమరావతి కాదు మావిగన్ పేరుని చేర్చాలని అంటే మాత్రం వారు ఎందుకు అంగీకరిస్తారు. పైగా అక్కడ అప్పటికి ఎంతో కొంత నిర్మాణాలు జరుగుతాయి కదా ఆ భూములను ఏమి చేస్తారని ప్రశ్నించకుండా ఉండరు కదా అని మేధావులు అంటున్నారు.

# ఎడిటర్ వాయిస్

## జగన్‌తో వివాదం.. రఘురామ సంచలన వ్యాఖ్యలు

ట్రిపుల్ ఆర్ అని ఆయనకు ముద్దుగా సోషల్ మీడియా పెట్టింది పేరు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కనుమూరి రఘురామ క్రిష్ణం రాజు రాజకీయాల్లో సీనియర్ నేత. ఉన్నది ఉన్నట్లుగా కుండబద్ధలు కొట్టినట్లుగా మాట్లాడుతారు. మనసులో ఏదీ దాచుకోరు. ఇక ఆయన స్నేహం ఇస్తే ప్రాణం ఇస్తారు, ఆగ్రహించారో నిప్పులే కురిపిస్తారు. ఇక రాజుల మర్యాదలు అన్నీ ఆయన చేసినట్లుగా ఎవరూ చేయరని అంటారు. ఆయన అందరితో ఎంతో కలుపుగోలుగా ఉంటారు, అయితే ఫైర్ బ్రాండ్ గానే రాజకీయాల్లో ఆయన పేరు గడించారు. అలాంటి రఘురామ క్రిష్ణం రాజు వైసీపీ ఎంపీ కాక ముందు ఒక మాదిరిగా జనాలకు తెలిస్తే వైసీపీ రెబెల్ ఎంపీగా ఏపీ మొత్తానికే కాదు రెండు తెలుగు రాష్ట్రాలకు జాతీయ స్థాయిలో కూడా అందరికీ తెలిసిపోయారు.

ఒక్కడిగా కత్తి యుధం : ఆయన జగన్ మీద చేసిన ఒంటరి పోరు ఢిల్లీలో నిత్యం కూర్చుని రచ్చబండ పేరుతో జగన్ మీద చేసిన విమర్శలు సెటైర్లు పంచులు అన్నీ కూడా సోషల్ మీడియాను ఊపేశాయి. మెయిన్ స్ట్రీమ్ మీడియాకు వార్తలుగా మారాయి. 151 సీట్లతో ఎంతో బలమైన ప్రభుత్వంగా వచ్చిన వైసీపీకి ఏ వైపు నుంచి ఎదురు లేని రోజులలో రఘురామ ఒక్కడే చేసిన కత్తి యుద్ధం ఆనక ఏపీలో జగన్ వ్యతిరేక రాజకీయ వాతావరణాన్ని పెద్ద ఎత్తున సృష్టించింది. ఇదిలా ఉంటే జగన్ తో వైరం కానీ వివాదం కానీ తనకు ఏ మేరకు రాజకీయ లాభాని చేకూర్చాయి అన్న దానితో పాటు డిప్యూటీ స్పీకర్ గా ప్రస్తుతం పొజిషన్ రాజకీయాలు అన్నిటి మీద రఘురామ క్రిష్ణం రాజు ఒక ప్రముఖ టీవీ చానల్ కి చ్చిన ఇంటర్వ్యూలో చాలా పంచుకున్నారు. అవి ఒక్కోసారి ఆసక్తిగా మరి కొన్ని సార్లు సంచలనంగా కూడా ఉన్నాయి.

రాజకీయంగా లాభం లేదు : జగన్ వంటి బలమైన ముఖ్యమంత్రిగా ఆ రోజులలో ఉన్న వేళ తాను ఢిల్లీ వేదికగా చేసిన పోరాటం ఒంటరిగా సాగింది అన్నారు. తొలి మూడేళ్ల వైసీపీ పాలనలో ఎవరూ ఆయనను ఎదిరించే సాహసం చేయలేకపోయారు అని రఘురామ గుర్తు చేశారు. తాను మాత్రం పోరాడాను అన్నారు. ఇక 2024 ఎన్నికల్లో తనకు ఎంత వరకూ అది కలసి వచ్చింది అంటే పెద్దగా లేదని ఆయన చెప్పారు, పైగా అందరూ తనను చూసి జడుసుకున్నారు అని అన్నారు. ఇదంతా మానవ నైజం అన్నారు. తనకు కోరుకున్న ఎంపీ సీటు దక్కకపోతే ఎన్నికలకు చివరి నిముషంలో ఎమ్మెల్యే సీటు దక్కిందని తాను కూటమి తరపున 174వ వాడిగా టికెట్ అందుకున్నాను అని చెప్పి మరీ రఘురామ ఆశ్చర్య పరచారు.

ఢిల్లీ మీదనే మోజు : తనకు ఢిల్లీ రాజకీయాల మీదనే మోజు ఉందని ఎంపీగానే వెళ్ళాలని ఉందని ఆయన మనసులో మాట చెప్పారు. అయితే ఎమ్మెల్యేగా తనకు అవకాశం దక్కింది, డిప్యూటీ స్పీకర్ గా చాన్స్ ఇచ్చారని ఈ పొజిషన్ బాగానే ఉంది కానీ ఎవరికి ఏది దక్కినా అదంతా తాను దేవుడి ఇచ్చింది అంటాను అని కర్మ సిద్ధాంతాన్ని బాగా నమ్ముతాను అని రఘురామ వేదాంత ధోరణిని ప్రదర్శించారు. అన్నీ మనం అనుకున్నవి జరగవు కదా అని కూడా అనడం విశేషం.

విజయసాయి మిత్రుడే : తనకు విజయసాయిరెడ్డి మంచి మిత్రుడే అని రఘురామ మరో విషయం చెప్పి షాక్ ఇచ్చారు. ఈ ఇద్దరి మధ్య వైసీపీలో ఉన్నపుడు భారీ ఎత్తున ట్వీట్ల యుద్ధం సాగింది. అయితే అదంతా గతం అని రఘురామ అన్నారు. పైగా ఆ ట్వీట్లు విజయసాయిరెడ్డి పేరుతో జగన్ దగ్గర ఉండే ఒక మూడడుగుల మనిషి పెట్టేవాడని తనకు తరువాత తెలిసింది అన్నారు. బూతులు కూడా దట్టించి మరీ విజయసాయిరెడ్డి లాంటి వారి ఖాతాల నుంచి పెట్టేవాడని రఘురామ చెప్పారు. ఇక విజయసాయిరెడ్డి కూడా ఒక నిస్సహాయ స్థితిలో తన మీద వైసీపీలో ఉన్నపుడు విమర్శలు చేశారు తప్ప వ్యక్తిగతంగా కాదని అర్థం చేసుకున్నాను అన్నారు. తాను తాడేపల్లిలో జగన్ భవనం ఉన్న ప్రాంతంలో ఒక యాభై ఇళ్ళ మధ్యలో ఉన్న విజయసాయిరెడ్డి ఇంట్లో ప్రస్తుతం అద్దెకు ఉంటున్నాను అన్నారు. ఆ ఇంటిని తనకు అద్దెకి విజయసాయిరెడ్డి ఇచ్చారని చెప్పారు. ఆ తరువాత ఇద్దరం మంచి మిత్రులుగా ఉన్నామని చెప్పారు.

జగన్ తో కూడా : ఇక తానూ విజయసాయిరెడ్డి ఇద్దరం అనేక విషయాల మీద చర్చించుకుంటామని అయితే జగన్ ప్రస్తావన అందులో రాదని అన్నారు. జగన్ గురించి ఎందుకు మాట్లాడుకోవాలని ఆయన ప్రశ్నించారు. జగన్ ఇపుడు ఓటమి చెందిన నాయకుడు అన్నారు. పైగా అసెంబ్లీలో తానే స్వయంగా జగన్ వద్దకు వెళ్ళి పలకరించి వచ్చాను అని కూడా చెప్పారు.

అవమానం జరిగింది : ఒక ప్రజా ప్రతినిధిగా రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న తనను ఆకివీడులో రామాలయంలోకి వెళ్ళనీయకుండా అడ్డుకోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తనలాంటి వారికే ఇలా అవమానం జరిగితే చేతులు ముడుచుకుని కూర్చుంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఆయన అన్నారు. రేపటి రోజున సామాన్యులను బెదిరించే స్థితికి వస్తారు అని అన్నారు. అందుకే తాను పోరాడుతున్నాను అన్నారు. మరో వైపు చూస్తే తాను నిజాలే మాట్లాడుతాను అన్నారు. పద్ధతిగానే వెళ్తున్నాను అన్నారు.

జై భీం అంటే అంబేద్కర్ : జై భీం అంటే అంబేద్కర్ అని ఆయన్ని ఆరాధించేవారు ఆయన సిద్ధాంతాలను అనుసరించాలి కదా అని ప్రశ్నించారు. అంబేద్కర్ బుద్ధ మతాన్ని స్వీకరించారని రఘురామ గుర్తు చేశారు. కానీ వేరే ఇతర మతాలను తాను స్వీకరించను అని ఆయన స్పష్టంగా చెప్పారు అని అన్నారు. దళిత క్రిస్టియన్స్ రిజర్వేషన్ల విషయం కూడా ఉందని అన్నారు. అలాంటి వారు కనుక రిజర్వేషన్లు వదులుకుంటే హిందూ మతంలో ఉన్న అసలైన దళితులకు న్యాయం జరుగుతుంది అని రఘురామ చెప్పడం విశేషం. మొత్తానికి రఘురామ ఇంటర్వ్యూలో చాలా బోల్డ్ గా అనేక విషయాలనే చెప్పుకొచ్చారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

## మరోసారి డ్రగ్స్ కలకలం.. ఆరుగురికి పాజిటివ్



### అర్ధరాత్రి ఈగల్ దాడులు

హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : వారాంతంలో హైదరాబాద్‌లో మరోమారు డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. గోల్కొండలోని తారామతి బారాదరి రిసార్టులో శనివారం అర్ధరాత్రి తెలంగాణ ఈగల్ నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. తారామతి బారాదరి రిసార్టులో శనివారం 'మోర్ దెన్ ఫ్రెండ్స్' పేరుతో ఒక ప్రైవేట్ ఈవెంట్ నిర్వహించారు. దీన్ని చంద్ర అనే వ్యక్తి నిర్వహించినట్లు సమాచారం. పర్యాటక ప్రచారంలో భాగంగా ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు వేడుకకు చివరి నిమిషంలో పోలీసుల అనుమతి కోసం ప్రయత్నించారు. పోలీసులు అనుమతి ఇవ్వకముందే ఈవెంట్ ప్రారంభించారు. మద్యం వినియోగానికి మాత్రం ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి తీసుకున్నారు. 200 మందికిపైగా హాజరైన వేడుకకు డ్రగ్స్ వినియోగదారుల సస్పెక్ట్ షీట్‌లో ఉన్న వారు వెళ్లినట్లు ఉప్పందుకున్న ఈగల్ డీఎస్పీ భిక్షపతి, స్థానిక గోల్కొండ ఠాణా పోలీసుల సహకారంతో రాత్రి 10 గంటల సమయంలో ఆకస్మికంగా సోదాలకు వెళ్లారు. ఎవరూ పారిపోయేందుకు అవకాశం లేకుండా చుట్టుముట్టి అనుమానాస్పదంగా ఉన్న దాదాపు 36 మందిని డ్రగ్స్ కిట్లతో పరీక్షించగా ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పాజిటివ్ వచ్చిన వారిలో పరం సి నిహార్, ఆశి, యోగేశ్వర్, అబ్దుల్ సర్వర్, జాసన్ అనే వ్యక్తులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## ఫేస్‌బుక్ పరిచయం.. రూ.2.36 కోట్ల మోసం



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : ఫేస్‌బుక్‌లో మహిళ పేరుతో పరిచయమైన గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మి ఓ వ్యక్తి రూ.2.36 కోట్లు పోగొట్టుకున్నాడు. 'ఫేస్‌బుక్ స్టోర్'లో కొనుగోలు, అమ్మకాలతో లాభాలు వస్తాయన్న బూటకపు మాటలతో మూడున్నర నెలల వ్యవధిలో ఈ డబ్బు బదిలీ చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్ ప్రాంతంలో నివసించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వీరభద్రరావుకు గతేడాది ఆగస్టులో ఫేస్‌బుక్‌లో ఒక ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. కోరా పేరుతో పరిచయం చేసుకున్న మహిళ.. తనది సింగపూర్ అని.. ప్రస్తుతం ముంబయిలో పనిచేస్తున్నట్లు చెప్పేది. ఇద్దరి మధ్య కొన్నిరోజులు చాటింగ్ జరిగాక ఫోన్ నంబర్లు మార్చుకున్నారు. ప్రస్తుతం తన తల్లి.. సవతి తండ్రితో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నట్లు కోరా చెప్పేది. తనకు జర్మనీ సహా దేశవిదేశాల్లో స్నేహితులున్నారంటూ ఫేస్‌బుక్ గ్రూపులో వీరభద్రరావును యాడ్ చేసింది. తమ స్నేహితులంతా ఫేస్‌బుక్ స్టోర్‌లో పెట్టుబడులు పెడుతూ భారీగా లాభాలు సంపాదించారని.. డబ్బుంటే ట్రేడింగ్ చేయాలని సలహానిచ్చింది. తొలుత నిరాకరించిన వీరభద్రరావు.. ఆ తర్వాత అంగీకరించడంతో కోరా ఫేస్‌బుక్ స్టోర్ పేరుతో ఒక లింకు పంపింది. అది ఓపెన్ కాకపోవడంతో ఏపీకే ఫైల్‌ను పంపింది. దీన్ని డౌన్‌లోడ్ చేయగానే అచ్చం ఫేస్‌బుక్ తరహా యాప్ వీరభద్రరావు ఫోన్‌లో ప్రత్యక్షమైంది. అందులోని స్టోర్‌లో వస్తువులు కొంటూ విక్రయిస్తూ లాభాలు గడించాలని చెప్పింది. సలహాల కోసం జర్మనీ స్నేహితురాలు బెల్లాతో మాట్లాడాలని ఆమె ఫోన్‌నంబర్ ఇచ్చింది. బెల్లా చెప్పినట్లు చేస్తూ పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాడు. సెప్టెంబరు 1 నుంచి డిసెంబరు 12 మధ్య క్రిప్టో వ్యాలెట్ ద్వారా మొత్తం రూ.2.36 కోట్లు పంపించాడు. ఈ యాప్‌లో లాభాలు వచ్చినట్లు చూపించినా డబ్బు విత్‌డ్రా అవకాశం ఇవ్వలేదు. కొన్ని నెలలపాటు పదేపదే అడిగినా లాభం, అసలు రెండూ ఇవ్వకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన వీరభద్రరావు సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

## పల్లెవెలుగు బస్సులో మంటలు.. కడప జిల్లాలో ప్రమాదం



కడప, విశ్వం వాయిస్ న్యూస్ : వైఎస్సార్ కడప జిల్లాలోని వేంపల్లి మండలంలో పెను ప్రమాదం తప్పింది. వీరన్నగట్టుపల్లె వద్ద ఓ పల్లెవెలుగు బస్సులో మంటలు చెలరేగాయి. విద్యుత్ వైర్లు తాకడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సులోని 21 మంది ప్రయాణికులు వెంటనే అప్రమత్తమై సురక్షితంగా కిందికి దిగిపోయారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలు ఆర్పేశారు. అప్రోచ్ రోడ్డుకు మట్టి ఎత్తుగా వేయడంతో విద్యుత్ లైను బస్సుకు తాకి ఈ ప్రమాదం జరిగింది.

**డ్రైవర్ అప్రమత్తతతోనే ప్రాణనష్టం తప్పింది: మంత్రి మండిపల్లి**

ఆర్టీసీ బస్సు దగ్ధం ఘటనలో డ్రైవర్ అప్రమత్తతతోనే ప్రాణనష్టం తప్పిందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. బస్సులో ప్రయాణించిన 21 మంది ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారని చెప్పారు. ఘటన అనంతరం అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి.. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించిన తీరు పట్ల మంత్రి అభినందనలు తెలిపారు. సమయోచిత నిర్ణయంతో పెద్ద ప్రమాదం తప్పిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## మనువాడిన 8 నెలలకే మట్టుబెట్టాడు

### ప్రేమ వివాహం చేసుకున్న భార్యను దారుణంగా కడతేర్చిన భర్త
### మహబూబ్‌నగర్ జిల్లాలో ఘటన



మూసాపేట, విశ్వం వాయిస్ న్యూస్ : జీవితాంతం తోడుగా ఉంటానని ప్రేమించి మనువాడిన ఎనిమిది నెలలకే భార్యను కిరాతకంగా హత్య చేసిన ఘటన మహ బూబ్‌నగర్ జిల్లాలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మూసాపేట మండలం పోల్కంపల్లికి చెందిన శ్రీదేవి(21) నర్సింగ్ పూర్తి చేశారు. అదే గ్రామానికి చెందిన డ్రైవర్ చందును 8 నెలల కిందట కుటుంబసభ్యులను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లయిన నెల రోజుల నుంచే భర్త రోజూ తాగొచ్చి ఆమెను వేధింపులకు గురిచేయడం మొదలుపెట్టాడు. పెద్దలను ఎదిరించి ఇంట్లో నుంచి రావడంతో ఎవరికీ చెప్పుకోలేక, మౌనంగా భరిస్తూ వచ్చారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి శ్రీదేవితో గొడవపడిన చందు ఆమె గొంతునులిమి హత్య చేశాడు. ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని గోనె సంచిలో వేసుకుని పొలం వద్దకు తీసుకెళ్లాడు. అనంతరం శ్రీదేవి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని తన సోదరుడికి ఫోన్ చేసి చెప్పాడు. సమాచారం అందుకున్న గ్రామస్థులు పొలం వద్దకు చేరుకోగా చందు అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు చేరుకొని మృతదేహాన్ని మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. శవపరీక్షలో ఆమెది హత్యగా తేలిన అనంతరం శనివారం ఉదయం మృతదేహాన్ని గ్రామానికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో నిందితుడు వచ్చేవరకు అంత్యక్రియలు జరపమని ఆమె కుటుంబసభ్యులు, గ్రామస్థులు ఆందోళనకు దిగారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకొని వారికి నచ్చజెప్పి అంత్యక్రియలు జరిగేలా చూశారు. కాగా నిందితుడు పోలీసుల ఎదుట లొంగిపోయి నేరం అంగీకరించాడని ఎస్సై వేణు తెలిపారు. పూర్తి వివరాలు విచారణలో తేలుస్తామని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బావ, బావమరుదుల దుర్మరణం

అశ్వారావుపేట గ్రామీణం, విశ్వం వాయిస్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో బావ, బావమరుదులు మృతి చెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల కథనం ప్రకారం.. ఏపీలోని ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటిరామన్నగూడేనికి చెందిన మడకం సంతోష్(19) సోదరితో అదే గ్రామానికి చెందిన పండు సందీప్(20)కు ఇటీవల నిశ్చితార్థమైంది. ఇద్దరు కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం చిచ్చోడిగుంపులో బంధువుల శుభకార్యానికి హాజరయ్యారు. తిరిగి స్వగ్రామం వెళ్తున్న క్రమంలో గాండ్లగూడెం శివారులో వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో సంతోష్, సందీప్‌కు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందారు.

**అండగా ఉంటారనుకుంటే అనంత లోకాలకు..**

మండకం నాగేశ్వరరావు, విజయ దంపతులకు ఒక కుమార్తెతో పాటు కుమారుడు సంతోష్ ఉన్నారు. కుమారుడు తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయ కూలి పనులు చేస్తూ కుటుంబానికి అండగా ఉంటున్నాడు. అలాగే పండు నాగేశ్వరరావు, నర్సమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. సందీప్ వీరి చిన్న కుమారుడు. వ్యవసాయ కూలి పనులు చేస్తూ కుటుంబానికి బాసటగా ఉంటున్నాడు. సంతోష్ సోదరిని ఏడాదిగా ప్రేమిస్తుండగా త్వరలోనే వీరి వివాహం చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇంతలో బావ బావమరుదులు ఇద్దరూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో ఇరువురి కుటుంబాల్లో విషాదం చోటుచేసుకుంది. ఘటనా స్థలిని ఎస్సై అఖిల సందర్శించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అశ్వారావుపేట ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పెన్నానదిలో స్నానానికి దిగి ఒకరి మృతి.. ఇద్దరి గల్లంతు

కడప, విశ్వం వాయిస్ న్యూస్ : వైఎస్సార్ కడప జిల్లా వల్లూరు మండలం పుష్పగిరి వద్ద పెన్నా నదిలో స్నానానికి దిగి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. దీంతో పోలీసులు వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టగా.. ఒకరి మృతదేహం లభ్యమైంది. మరో ఇద్దరి ఆచూకీ కోసం వెతుకుతున్నారు. ముగ్గురు యువకులను కడపకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

### డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు

## పలువురు అధికారులు డుమ్మా

-జాతీయ నాయకుల వేడుకలకు కొనసాగుతున్న అవమానాలు
- నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తా
- సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు భరత్ కుమార్



రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ : కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు భారతదేశ జాతీయ నాయకుల పండుగలను జాతి నాయకుల పండుగలుగా భావించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఖండవిల్లి భరత్ కుమార్ ఆరోపించారు. ఆదివారం ఆయన వెంటూరులో మాట్లాడుతూ గత ఏడాది భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొనకుండా మండల స్థాయి అధికారులు డుమ్మా కొట్టారని అదే విధంగా ఆదివారం జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు డిప్యూటీ ఎంపీడీవోలు , మండల కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, గ్రామ, మండల రెవెన్యూ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు , ఆయా గ్రామాల పంచాయతీ అభివృద్ధి అధికారులు, వెలుగు పథకం అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది డుమ్మా కొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ స్వాతంత్ర సమరయోధుడి జయంతి వేడుకల్లో అధికారులు పాల్గొనక పోవడం చూస్తే జాతీయ నాయకులను జాతి నాయకులుగా ఉద్యోగులు చూస్తున్నారని ఆరోపించారు. జాతీయ నాయకులను స్మరించుకోవడం కోసం కనీసం పది నిమిషాల సమయం కేటాయించలేరా అని ఉద్యోగులను ప్రశ్నించారు. జాతీయ నాయకుల జయంతి వేడుకల్లో పాల్గొనక పోవడం ఆ నాయకులను అవమానించడమేనన్నారు. డుమ్మా కొట్టిన అధికార యంత్రాంగంపై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని భరత్ కుమార్ తెలిపారు.

## డైవర్స్ సనాతన ధర్మానికి ప్రమాదం

### పండిత విజయ సింహాచార్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : సనాతన ధర్మంలో డైవర్స్ అనే అంశం ద్వారా కుటుంబ వ్యవస్థను ప్రమాదస్థితికి తీసుకు వెళు తున్నారని సుధా పండితులు విజయ సింహాచార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర మధ్వ సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మల్లిక సత్రంలో నిర్వహించిన వధూవరుల పరిచయ సభను జ్యోతి ప్రజ్వలన చేసి విజయసింహచార్ లాంచనంగా ప్రారంభించారు.బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక తాలుకు ప్రత్యేక పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ హైందవ ధర్మంలో వివాహ వ్యవస్థ ఎంతో పవిత్రమైనదని కేవలం చిన్నచిన్న విషయాలకే మనస్పర్ధలు డైవర్స్ కు వెళ్లడం శోచనీయమన్నారు. భారతీయ ఇతిహాస చరిత్రలో ఆలుమగల అంశానికి ఎంతో ప్రాధాన్యత ఉందని దీని ద్వారా హిందూ ధర్మంతో పాటు కుటుంబ వ్యవస్థకు రక్షణగా ఉంటారని అందుకే వివాహ వ్యవస్థలో అనేక విషయాలను పూర్వీకులు పొందుపరిచారని విజయ సింహాచార్ గుర్తు చేశారు .పూర్వీకులను ఉద్ధరించడంతోపాటు నిత్య కర్మల ఆచరణకు వివాహ వ్యవస్థ ఎంతో పవిత్రమైనదని ఆయన చెప్పారు. నేటి పరిస్థితులను సరిగా అవగాహన చేసుకోకపోవడం ద్వారా కలుగుతున్న దుష్పరిణామాలకు నేటి యువతీ యువకులు బలి అవడం అత్యంత విచారకరమని విజయ సింహా చార్ అన్నారు. పరస్పరం అవగాహన చేసుకుంటూ ఆలుమగలు తమ జీవితాన్ని ముందుకు సాగించాలని దాని ద్వారా కుటుంబాలు అందంతోపాటు హిందూ ధర్మ పరిరక్షణ కు దోహద పడిన వారవుతారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా బ్రాహ్మణ వధువు వరుల పరిచయ వేదికను విజయవంతంగా నిర్వహిస్తూ అనేక మందికి వివాహం చేయించిన ఘనత పుణ్యం ఈ కమిటీకి దక్కిందని ఆయన కొనియాడారు. పరిచయ వేదిక సందర్భంగా తోలుత రుక్మిణి కళ్యాణాన్ని శాస్త్రక్తంగా హనుమంత ఆచార్ నిర్వహించారు. పరిచయ వేదిక కన్వీనర్ కాకినాడ మధ్వ సభ కమిటీ కార్యదర్శి రాచూరి శేషగిరిరావు మాట్లాడుతూ ఈ పరిచయ వేదిక కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో వధు వరుల తానుకు కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని చెప్పారు. నాలుగో సంవత్సరం



నిర్వహిస్తున్న పరిచయ వేదిక కార్యక్రమం ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందని అందరికీ ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఆంధ్ర మధ్వ సమాఖ్య కార్యదర్శి కందాలం నరసింహారావు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం విజయదశమినాడు ఏర్పాటు అయిన సమాఖ్య ఆశయాలకు అనుగుణంగా అనేక కార్యక్రమాల్లో అందరు సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తుందని చెప్పారు. సమాఖ్య ప్రధాన ఉద్దేశం అయినా మన ధర్మాన్ని కాపాడుకుంటూనే మనతోపాటు ఉన్న నిరుపేదలకు సేవా కార్యక్రమాల ద్వారా సహాయ సహకారాలు అందించడం, సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలవాలన్నదే సమాఖ్య లక్ష్యమని కందాల నరసింహారావు వివరించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు అంగర లక్ష్మీనరసింహారావు ,అధ్యక్షులు సాల్వ పంతులు రాఘవేంద్రరావు, ఉపాధ్యక్షులు బారు రమణారావు , దామోజీ వరపు హనుమంత సుబ్బారావు ,డాక్టర్ యాతగిరి పరశు రామ్ ,జమ్మి వెంకటకృష్ణారావు ,ప్రధాన కార్యదర్శి కాకుల వరపు భరణి కుమార్ ,కార్యదర్శి నరసింహారావు ,కోశాధికారి రాచూరి కళ్యాణ చక్రవర్తి ,సహాయ కార్యదర్శి చట్టి హనుమంతరావు, కాకినాడ మధ్వ సభ కమిటీ కార్యదర్శి రాచూరి శేషగిరిరావు, మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ ,న్యాపతి రవీంద్ర ,,కృష్ణ ద్వైపాయన మజుందార్ రామారావు , చిల్లరిగా వెంకట అన్నాజీ రావు , సారంగి ఆదిత్య, రాచూరి రాఘవేంద్ర స్వామి,కోపల్లె రామకృష్ణ , బాదం రామచంద్ర రావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన కొనాల చంద్రబోస్



మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ : వైయస్సార్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆ పార్టీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి కోనాల చంద్రబోస్ మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని వైసిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో చంద్రబోస్ అధినేత జగన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కొనాల చంద్ర బోస్ మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జగన్ సూచించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నేతృత్వంలో అధినేతను కలిసే అవకాశం లభించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో చేరిన అనంతరం తొలిసారిగా జగన్‌ను కలవడం తనకు ఆనందంగా ఉందన్నారు.

### దళిత జాతి అభివృద్ధికి బాబు జగజీవన్ రామ్

## సేవలు చిరస్మరణీయం

### రాయవరం ఎంపీడీవో కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం



రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ : దళిత జాతి, దేశ అభివృద్ధికి బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని మండల పరిషత్ అధ్యక్షులు నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన రాయవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రముఖ జాతీయ నాయకుడు బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వై.ఎస్.ఎన్ గోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొలుత బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షులు నౌడు వెంకటరమణ, రాయవరం గ్రామ తేదేపా సీనియర్ నాయకులు ఉండవల్లి రాంబాబు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ నౌడు వెంకటరమణ మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఎస్. సుధారాణి, కార్యాలయ సిబ్బంది పాల్గొని బాబు జగజ్జీవన్ రామ్‌కు నివాళులర్పించారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

సోమవారం, 06 ఏప్రియల్ 2026




www.viswamvoice.com

జక్కంపూడి గణేష్ జన్మదినోత్సవం సందర్భంగా

## మెగా రక్తదాన శిబిరం

### కొలగాని నాయుడు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి

జక్కంపూడి గణేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని అమలాపురానికి చెందిన కొలగాని నాయుడు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజరాజేశ్వరీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. తలసేమియా బాధితులు, గర్భిణీ మహిళలు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 103 మంది యువకులు రక్తదానం చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్‌చార్జ్ జక్కంపూడి విజయలక్ష్మి, కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలగాని నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జక్కంపూడి గణేష్ జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చని, యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరం

### 80మందికి 40 వేల రూపాయలు ఫించన్ల పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాజేష్ డయాబెటిస్ అండ్ ఎండోక్రైన్ సెంటర్ వారిచే ఉచిత మెడికల్ క్యాంప్, వృద్ధులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక ఎస్. కె. వి. టి.డిగ్రీ కళాశాల ఆనంద గార్డెన్స్‌లో క్లబ్ అధ్యక్షులు శనపతి సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాకర్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ రాజు, రీజినల్ కౌన్సిలర్ మాసవరపు భాస్కర్ రావు, సెక్రటరీ మంచాల మల్లేశ్వరరావు, ట్రెజరర్ వి.నాగ సత్య, డిప్యూటీ గవర్నర్ కీర్తి బాబ్జీ, డాక్టర్ వి.నాగ కార్తీక్ (ఎం.డి.న్యూరాలజీ) హాజరయ్యారు.క్లబ్ సెక్రటరీ గుబ్బల గంగాభవానీ ముఖ్య అతిథులను వేదిక మీదకు ఆహ్వానించారు.ముఖ్య అతిథుల గురించి సూరపురెడ్డి తాతారావు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగ కార్తిక్ వృద్ధుల గురించి ఆరోగ్యకరమైన సూచనలు చేశారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ రాజు యోగా & లాఫింగ్ క్లబ్ గత పదిహేను సంవత్సరాల నుండి చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల అభినందనలు తెలియజేసారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా వృద్ధులకు, వికలాంగులకు ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున 80 మందికి 40,000/- అందజేశారు. వృద్ధులకు ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్, థైరాయిడ్ పరీక్షలను సుమారు 80 మందికి చేశారు. అబ్బులు అనే వికలాంగునికి చనపురెడ్డి రాజు ఉచితంగా వీల్ చైర్ అందించారు.డిప్యూటీ గవర్నర్ కీర్తి బాబ్జీ 5000 రూపాయలు వికలాంగుల సహాయ నిధికి అందించారు. పామర్తి నైనిక పుట్టిన రోజు సందర్భంగా అల్పాహారం అందించారు. గుబ్బల గంగాభవానీ, భేరి రత్నాంబ, కందుల జయ వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు.మెడికల్ మూర్తి వృద్ధులకు ఉచితంగా మందులు అందజేశారుఈ సందర్భంగా ముఖ్య అతిథులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ పామర్తి గోపాలరావు, రామబ్రహ్మం, ఆదిరెడ్డి రామకృష్ణ, రొక్కం గోపి, వైస్ ప్రెసిడెంట్ అనసూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అంతా వాకర్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కోఆర్డినేటర్ సూరపురెడ్డి తాతారావు ఆధ్వర్యంలో జరిగింది.

జోయాలుక్కాస్ కాకినాడలో ఏప్రిల్ 4వ తేదీ నుండి

## 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, కాకినాడలో ఏప్రిల్ 4, 2026 నుండి కాకినాడ షోరూమ్‌లో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో కాంతి విరజిమ్మడానికి సిద్ధంగా ఉంది. ఈ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రదర్శన వజ్రాల ఆభరణాలలో నైపుణ్యం, సొగసు మరియు ఆవిష్కరణల యొక్క మరపురాని వేడుకగా ఉంటుందని వాగ్దానం చేస్తుంది.పెళ్లి సెట్ల నుండి ఆధునిక రోజువారీ మెరుపు వరకు, ఈ ప్రదర్శనలో శాశ్వత సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే ఆభరణాలు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఇది ప్రదర్శన సమయంలో మాత్రమే పరిమిత కాలానికి అందుబాటులో ఉంటుంది. జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ అన్నారు: "బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాల శాశ్వత ఆకర్షణకు మరియు ఆభరణాల రూపకల్పనలో పరిపూర్ణత పట్ల మాకున్న అభిరుచికి నివాళి. కాకినాడ మా ప్రయాణంలో ఒక ప్రత్యేక మైలురాయి, మరియు పండుగ సీజన్‌లో ఈ ప్రదర్శన వినియోగ దారులకు అందం, వ్యక్తిత్వం మరియు నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది."ఈ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో హైదరాబాద్‌లోని పంజాగుట్ట షోరూమ్‌లో మాత్రమే, 2026 ఏప్రిల్ 19 వరకు నిర్వహించ బడుతుంది. విలాసానికి, ప్రేమకు మరియు శాశ్వతమైన అందానికి చిహ్నంగా నిలిచే ఈ అద్భుతమైన వజ్రాల ప్రపంచాన్ని సందర్శించ వలసిందిగా అందరినీ ఆహ్వానిస్తు న్నాము. ఇక్కడ ప్రతి ఆభరణం ఒక అందమైన కథను వినిపిస్తుంది.కార్యక్రమంలో ఆంధ్రా జోన్ రీజనల్ మేనేజర్ ఓఎస్ రాజేష్ , కాకినాడ షోరూం బ్రాంచ్ ఇంచార్జ్ జీఈఓ సెబాస్టియన్ హాజరయ్యారు.

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### చిన్న వయసులోనే మంత్రి బాధ్యతలు స్వీకరించిన నేత : ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** సామాజిక న్యాయం సాధనకు అపారమైన కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను మండపేట కరాచీ సెంటర్, 7వ వార్డు, 8వ వార్డుల్లో మందపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొని, పార్టీ శ్రేణులతో కలిసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 7వ వార్డు, 8వ వార్డుల్లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశ ఉపప్రధానిగా పనిచేస్తూ అనేక సంస్కరణలు చేపట్టిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. చిన్నవయసులోనే మంత్రిత్వ బాధ్యతలు చేపట్టిన మహనీయుడని యువతి యువకులందరూ కూడా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాబు జగజీవన్ రామ్ సంఘసంస్కర్త, స్వతంత్ర సమరయోధుడుగా అయన చేసిన కృషికి 1991 లో భారత తపాలా సేక వరు తపాలా బిళ్ళ మీద ఆయన ఛాయాచిత్రాన్ని ముద్రించి గౌరవించడం జరిగిందన్నారు .భారతదేశంలో వ్యవసాయాన్ని ఆధునికరించడంలో ఆయన అందించిన సహకారం మరువలేనిది కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా రెండు పర్యాయాలు చేసిన అనుభవస్తుడని,1974 కరువు సమయం లో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కేంద్ర ప్రభుత్వం కోరినప్పుడు అంగీకారం తెలపడం మనమంతా ఎప్పటికైనా గుర్తించుకోవాల్సిన విషయం అని తెలిపారు.పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అనేక కీలక సంస్కరణలు తీసుకొచ్చి వారి ఉన్నతికి కృషి చేశారన్నారు. మండపేట కరాచీ సెంటర్‌లో అనేక జాతీయ నాయకుల విగ్రహాలు ఉండటం వల్ల దీన్ని జాతీయ నాయకుల విగ్రహాల సెంటర్ గా నామకరణం చేశామని గుర్తు చేశారు. నందమూరి తారకరామారావును కూడా జాతీయ నాయకుడిగా గుర్తించి, ఈ సెంటర్‌లో బడుగు బలహీన వర్గాల నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడం వారికి ఇచ్చే గౌరవమని తెలిపారు. పేదల అభివృద్ధికి ప్రభుత్వాలు, పార్టీలు అతీతంగా కృషి చేయాలని, జాతీయ నాయకులను పేటలకు పరిమితం చేయడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ అభిప్రాయపడ్డారు. కరాచీ సెంటర్‌ను ఎన్టీఆర్ సెంటర్‌గా ఉన్నప్పటికీ, ఎన్టీఆర్‌ను జాతీయ నాయకుడిగా గుర్తించి మహానాయకుల విగ్రహాలు ఏర్పాటు చేసిన నుండి దీన్ని జాతీయ నాయకుల సెంటర్‌గా ఆలోచించి నామకరణం చేశామని వివరించారు. పార్టీలకు అతీతంగా నాయకుల త్యాగాలను గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాజబాబు, ఓగిరాల దేవి, పిల్లి శ్రీనివాస్, ముమ్మిడివరపు బాపిరాజు, ఎర్రగుంట అయ్యప్ప, మాజీ కౌన్సిలర్ కొల్లి వరలక్ష్మి, కొల్లి సత్యనారాయణ, సన్మాన ధనరాజు, కనికెళ్ళ ప్రసాద్, కొడమంచిలి భాస్కరరావు, గుడిమెట్ల శ్రీనివాస్, మందపల్లి చిన్నారి, కొల్లి చిన్నారావు, అయినవిల్లి రామణ, శ్యామ్, విప్పర్తి సింహాచలం, యార్లగడ్డ పృథ్వీరాజ్, సత్తిబాబు, మందపల్లి సతీష్, శీలి సత్యనారాయణ, యంట్రా బుజ్జి, సీరంగి శ్రీనివాస్, టేకుమూడి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మాడిశెట్టి సత్యనారాయణ, మొండి మురళి, అలీఖాన్ బాబా, మీగడ శ్రీను, జొన్నపల్లి సత్తిబాబు, ముక్క సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చింతాడ సురేష్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### -ముఖ్య అతిథిలుగా మేడపాటి షర్మిల రెడ్డి, దాసి వెంకట్రావు






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ చింతాడ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాజమండ్రి స్థానిక బైపాస్ రోడ్ లోని సిమెంటరీ పేట జంక్షన్ వద్ద గల డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ చింతాడ సురేష్ కుమార్ మాట్లాడుతూ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆదేశాల మేరకు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డుతో కేంద్ర ప్రభుత్వం సత్కరించాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసి వెంకటరావు,తిరగాటి దుర్గారావు,కాటం రజనీ కాంత్,పీతా రామకృష్ణ, కృష్ణవేణి,జొన్నాడ విల్సన్, గారా చంటిబాబు,ముప్పిడి రాజు,మద్రి నాగ,మన్యాల శ్రీను,రాచర్ల పద్మ, ఏలుచూరి సుబ్బారావు, కింతాడ రవి, తమ్మంద్రు యేసు రాజు ,రాచర్ల నాగరాజు,అత్తమూడి రమణ,వంగల మహాలక్ష్మి, చింతల దుర్గ, భీమవరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు అండగా నిలిచిన

## అజేయ నాయకుడు బాబు జగజ్జీవన్ రామ్

### - శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా రాజమండ్రి రూరల్ మండలం బొమ్మూరు గ్రామంలో స్థానిక అరుంధతి పేటలోని ఆయన విగ్రహానికి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కుడుపూడి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఆయన దేశానికి సేవ చేసిన నాయకుడన్నారు. స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర మంత్రిగా, మాజీ ఉప ప్రధానిగా దేశ పరిపాలనలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజా సంక్షేమానికి అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలని, సమాన అవకాశాలు కల్పించాలని ఆయన చేసిన నిరంతర కృషి దేశానికి మార్గ దర్శకంగా నిలిచిందన్నారు. ఆయన ఆలోచనలు, సేవలు నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయని, అందుకే ఆయన అణగారిన వర్గాల అజేయ నాయకుడిగా పేరు పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ టిడిపి గ్రామ కార్యదర్శి ఇండిగమెల్లి రవికుమార్,అరుంధతి యువజన సంఘం యూత్, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ రామ్ ఆశయాలను పాటించాలి

### అడుగుజాడల్లో నడువాలి - మేడవరపు భద్రందొర



**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మేడవరపు భద్రందొర ఆధ్వర్యంలో సమిశ్రగూడెం గ్రామంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భద్రందొర మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో పుట్టి ఈ దేశానికి వెలుగులు ప్రసాదించారు, సుమారు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా మరియు ఉప ప్రధానిగా ఈ దేశానికి సేవలు అందించారు. ఈ దేశంలో ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను తూచా తప్పకుండా ఆయన అడుగుజాడల్లో నడుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సగటు మానవుడు బ్రతకలేని పరిస్థితి వచ్చిందని తక్షణమే పెంచిన ప్రతి వస్తువు మీద రేటులు, గ్యాస్ ధరలు తగ్గించాలి డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తుందని ఈ దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని అలాగే ఈ రాష్ట్రానికి తొలి మహిళగా ముఖ్యమంత్రిగా వైఎస్ షర్మిలరెడ్డి అవుతారని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాలు, యువత రైతులు అందరికీ న్యాయం జరగాలన్న అదొక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు గద్దం రవీంద్రబాబు, ముప్పిడి సువర్ణరాజు, మాజీ ఏం పి టి సి నరసింహ మూర్తి, రాజారత్నం, మెహబూబ్ వలి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు డ్రింక్స్, బిస్కెట్స్ పంచిపెట్టారు.

బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా

## పోలీస్ శాఖ ఘన నివాళులు

విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి



భారతదేశ మాజీ ఉప ప్రధాన మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగజీవన్ రామ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఏ.వి.ఆర్.పీ.బి. ప్రసాద్ పాల్గొని బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ దేశానికి చేసిన విశిష్ట సేవలను స్మరించారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడవడం మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు (ఏఆర్ డిఎస్పీ), బ్రహ్మానందం (ఏఆర్ ఆర్ఐ), కోటేశ్వరరావు (ఏఆర్ ఆర్ఐ), బాలాజీ (ఏఓ)తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొని బాబు జగజీవన్ రామ్‌కు ఘన నివాళులర్పించారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే

## కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ రాహుల్ మీనా

విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి



డాక్టర్ బి.ఆర్. అం బేద్కర్ కోనసీమ జిల్లాలో రౌడీయిజం, గూండా యిజం అణచివేతకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లకు ఆదివారం ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు రౌడీ షీటర్ల ప్రస్తుత ప్రవర్తనను సమీక్షించి వారికి పలు కీలక సూచనలు చేశారు. నేరాలకు స్వస్తి పలకాలని, పాత నేర చరిత్రను విస్మరించి సమాజంలో గౌరవప్రదమైన పౌరులుగా జీవించాలని హితవు పలికారు. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసినా, పాత నేరాలను పునరావృతం చేసినా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేర ప్రవృత్తిని వదిలి మంచి జీవనోపాధిని ఎంచుకుని కుటుంబాలతో ప్రశాంతంగా జీవించాలని మార్గనిర్దేశం చేశారు. జిల్లాలో అసాంఘిక శక్తులకు, రౌడీయిజానికి తావులేదని, ప్రజల భద్రత పోలీస్ శాఖ ప్రథమ ప్రాధాన్యత అని రాహుల్ మీనా ఐపీఎస్ తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారైనా వెనకాడకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ కౌన్సిలింగ్ ద్వారా రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు వస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత స్టేషన్ హౌస్ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని రౌడీ షీటర్ల వ్యక్తిగత వివరాలు, వారి ప్రస్తుత వృత్తి వ్యాపారాలను ఆరా తీశారు.








# సామాజిక సమానత్వానికి ప్రతీక జగజ్జీవన్ రామ్

## జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ కొనియాడారు. ఆదివారం భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను స్థానిక కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజకీయాల్లో ధృవతారగా నిలిచిన డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని జరుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమానత్వానికి నిదర్శనమైన ఆయన కేవలం నాయకుడే కాకుండా సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. అంటరానితనం, వివక్ష వంటి సమస్యలపై పోరాడుతూ అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారని చెప్పారు. సాధారణ కుటుంబంలో జన్మించి దేశ ఉపప్రధాని స్థాయికి ఎదిగిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవం విజయవంతం కావడంలో ఆయన పాత్ర కీలకమని, దేశం ఆహార స్వయం సమృద్ధి సాధించడంలో విశేషంగా కృషి చేశారని వివరించారు. రక్షణ శాఖ మంత్రిగా భారత్-పాక్ యుద్ధ సమయంలో ఆయన నాయకత్వంలో భారత సైన్యం చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని చెప్పారు. కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలను తీసుకువచ్చారని తెలిపారు. ఆయన ఆశయాలను కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలని, కుల మతాలకు అతీతంగా సమాజంలోని ప్రతి వ్యక్తికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేయడం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని కలెక్టర్ అన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రతి లబ్ధిదారునికి చేరేలా అందరం కృషి చేయాలని అన్నారు. “మనిషి తన పుట్టుకతో కాదు, తన గుణగణాలు, పనులతో గొప్పవాడవుతాడు” అనే జగజ్జీవన్ రామ్ మాటలను స్మరించుకోవాలని సూచించారు. ఏవో కే.కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలను ఎదుర్కొంటూ విద్య ద్వారా మార్పు తీసుకురావాలని సంకల్పంతో ఆయన ముందుకు సాగారని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజాసేవకుడిగా దేశానికి అపార సేవలు అందించారని అన్నారు. సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి పి. జ్యోతిలక్ష్మి దేవి మాట్లాడుతూ, అణచివేయబడిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానాయకుడని పేర్కొన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. డివిఎంసి సభ్యులు పి.రజనీ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి సామాజిక చైతన్యం తీసుకువచ్చిన సంస్కర్త అని అన్నారు. సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా సేవలందించి చట్టసభల్లో తన ప్రతిభను చాటారని పేర్కొన్నారు. డివిఎంసి సభ్యులు టి.మోహన కుమార్ మాట్లాడుతూ, బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న ఆయన జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. డివిఎంసి సభ్యులు వి.సుధీర్ మాట్లాడుతూ, దళితులు మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన నాయకుడని పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి తోడ్పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి సభ్యులు శ్రీనివాస్ రాజు, డిటిఓ రామనాథం, హాస్టల్ విద్యార్థినీలు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపేటలో బాబూ జగ్జీవన్ రామ్

## జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ కార్మిక,వ్యవసాయ శాఖ మంత్రిగా దేశ ఉప ప్రధానిగా ఆయన సేవలు చిరస్మరణీయం జగ్జీవన్ రామ్ బాటలో పయనించడం మన కర్తవ్యం పేదరికంలో పుట్టి, స్వాతంత్ర సమరంలో పాల్గొని, రాజ్యాంగ రచనా సభ్యునిగా, దేశ ఉపప్రధానిగా మన దేశానికి సేవలందించిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని, ఆయన బాటలో పయనించడం మనందరి కర్తవ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా కొత్తపేటలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ ఆ జీవన పర్యంతం పాటు పడ్డారని కొనియాడారు. సఫాయి కార్మికుల సంక్షేమం కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి పని చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 50 సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యునిగా పనిచేసి రికార్డు సృష్టించారన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ఏర్పడిన తొలి మంత్రివర్గంలో అతి చిన్న వయస్సులో కార్మిక శాఖామంత్రి గా పనిచేసిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ ది అన్నారు. ఆయన హయాంలో కార్మిక అనుకూల చట్టాలు తెచ్చి కార్మికులకు ఎంతగానో మేలు చేశారని తెలిపారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో కరువు వచ్చి అందరూ ఆకలి బాధలతో ఉండడం గమనించి హరిత విప్లవానికి నాంది పలికి భారతదేశానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. తృటిలో ప్రధానిగా అవకాశం కోల్పోయారని, భారతదేశ ఉప ప్రధానిగా గొప్ప గొప్ప నాయకులతో కలిసి దేశానికి సేవ చేశారన్నారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా ఉంటూ గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించడంలో బాబూ జగ్జీవన్ రామ్ తనదైన శైలిలో కృషి చేశారని కీర్తించారు. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ చూపించిన మార్గం నేడు భారతదేశాన్ని శ్రీరామ రక్షలా ముందుండి నడిపిస్తుందన్నారు.ప్రజల కోసం ప్రజలే తమ నాయకుల్ని ఎన్నుకునేలా ప్రజాస్వామ్య విధానాలను, శాసన,కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలను ఏర్పాటు చేశారని ఇందులో జగ్జీవన్ రామ్ సైతం కీలక పాత్ర పోషించారన్నారు. అట్టడుగు వర్గాలు,పేద వర్గాలు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలని వారు కోరుకున్నారని,అవన్నీ నేడు సాకారమవుతున్నాయన్నారు వర్గీకరణతో అణగారిన వర్గాల్లో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. అందరూ బాగుండాలని ఆనాడు ఆ మహానుభావులు సంకల్పించారని, దాన్ని నేడు ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల మార్గదర్శకత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరి అభివృద్ధి కోసం, ప్రధానంగా అట్టడుగున ఉన్న వర్గాల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెళు న్నాయన్నారు. ఎన్డీఏ కూటమి నేతలుగా తామంతా బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కంకణ బద్ధులమై ఉన్నామన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో కూతమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమకారుడు జగజ్జీవన్ రామ్

**- రామచంద్రపురం నియోజకవర్గంలో ఘనంగా జయంతి వేడుకలు**
**- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు డాక్టర్. బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా రామచంద్రపురం పట్టణం, కాజులూరు, కె.గంగవరం మండలాల్లో ఘనంగా నివాళులర్పించారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులతో కలిసి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలిత రామచంద్రపురం పట్టణంలోని స్టీల్‌వెల్ పేటలో ఉన్న ఆయన విగ్రహం వద్ద, ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలోని విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామచంద్రపురం మండలం చోడవరం, నరసారపుపేట గ్రామాల్లో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కేకు కోసి వేడుకల నిర్వహించారు. అనంతరం కాజులూరు మండలం గొల్లపాలెం, కాజులూరు గ్రామాల్లో, అలాగే కె.గంగవరం మండలం కె.గంగవరం గ్రామంలో ఏర్పాటు చేసిన డా. బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ డా. బాబూ జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. భారత దేశ తొలి దళిత ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు స్ఫూర్తి దాయకమన్నారు. ఏంసి చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబం నుంచి దేశ స్థాయిలోఉన్నత పదవులు అలంకరించినా.. సాధారణ జీవితము గడిపిన గొప్ప మనిషిని కీర్తించారు. గాంధీజీ పిలుపు మేరకు స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, ఏఎంసి డైరెక్టర్ ఖండవల్లి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, రామచంద్రపురం పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దిగుమర్తి వీరబాబు, అమలాపురం పార్లమెంటు కార్యదర్శి సిర్రా సురేష్, గంగవరం మండల జనసేన అధ్యక్షులు సిర్రా రాజ్ కుమార్, రవ్వా భూషణం, కాటే సుబ్రహ్మణ్యం, మోర్త చినబాబు, గొల్లపల్లి కృష్ణ, పలివెల రాజు, సుధీర్, సత్తిబాబు,కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బండారుకి బిజెపి నేతల సన్మానం

**లొల్ల లాకుల ఆధునీకరణకు నిధులు సమకూర్చిన ఎమ్మెల్యే**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ఆధ్వర్యంలో ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల ఆధునీకరణకు నిధులు తీసుకురావడంలో ఎంతో కృషి చేసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుని బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం మాట్లాడుతూ లొల్ల లాకులు మరియు బ్రిడ్జి నిర్మాణం కోసం ఆ ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారని ఆ ఇబ్బందులు గుర్తించిన ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి లాకులు మరియు బ్రిడ్జి నిర్మాణం కోసం భారీ స్థాయిలో నిధులు సుమారు 74.20 కోట్ల రూపాయలు మంజూరు చేయడం హర్షనీయమని కొనియాడారు. లొల్ల లాకుల ఆధునీకరణకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, ఏపీ బిజెపి అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు పొనుగుపాటి శ్రీనివాస్ బిజెపి కొత్తపేట మండల అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు బిజెపి పార్టీ తరపున నూతనంగా నియమితులైన కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొలకోటి వెంకటేశ్వరరావు, బిజెపి పార్టీ తరపున ఆత్మ కమిటీ డైరెక్టర్ మద్దింశెట్టి శ్రీనివాసరావు,బిజెపి పూర్వపు మండల అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి, బిజెపి సీనియర్ నాయకులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం, బిజెపి ఎస్సీ మోర్చ నాయకులు అజ్జరపు సత్యనారాయణ, బిజెపి కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు కోటిపల్లి రఘురాం వేణుగోపాల్, బిజెపి సీనియర్ నాయకులు అన్యం సత్యనారాయణ, బిజెపి యువమోర్చ నాయకులు కోటిపల్లి దామోదర్ , యువమోర్చ మండల అధ్యక్షుడు వలపశెట్టి కిరణ్, కంచు స్థంభం శ్రీనివాస్ , కోటిపల్లి పళ్లంరాజు,ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ వేడుకలు క్రీస్తు సందేశం అందరికి ఆదర్శం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏసు క్రీస్తు తన సందేశంలో శాంతి సామరస్యం సౌభ్రాతృత్వంతో జీవనం సాగించాలని చెప్పారని లిటిల్ ఫ్లాక్ లూథరన్ చర్చ్ చైర్మన్, రెవ.డామియన్ ఇశ్రాయేలు సమీరా పేర్కొన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలోని రెవ.డామియన్ ఇశ్రాయేలు సమీరా ఆధ్వర్యంలో ఆదివారం క్రీస్తు పునరుత్థాన (ఈస్టర్) వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వేకువజామునే సమాదుల వద్దకు వెళ్లి పూర్వీకుల సమాదుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కుటుంబ సమేతంగా పూర్వీకులకు నివాళులర్పించారు. అనంతరం చర్చిలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాక్యోపదేశకులు రెవ.పి. డేవిడ్ రాజు(మాజీ బిషప్, తూర్పుగోదావరి జిల్లా) మాట్లాడుతూ క్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ శాంతి యుత జీవనం సాగించాలని పేర్కొన్నారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, యూత్ సభ్యులు,సంఘ విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మందేశ్వర స్వామి వారి దేవస్థానంలో

## వినాయకునికి పంచ లోహాల కవచం బహుకరణ



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానంలో వేంచేసియున్న శ్రీ ఉమా నాగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న గణపతికి విజయవాడ వాస్తవ్యులు వాసా పల్లపరాజు దంపతులు మరియు వాసా వెంకట సత్యనారాయణ దంపతులు వినాయకునికి పంచ లోహాల కవచం పురోహితులు వెలవలపల్లి వెంకన్న ప్రోత్సాహంతో మరియు భక్తితో సమర్పించడమైనదని దారపురెడ్డి సురేష్ బాబు, సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

### చేనేత కార్మికుల సంక్షేమానికి

## రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఎమ్మెల్యే దేవ వరప్రసాద్**



**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకొంటుంది. చేనేత మరమగ్గాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే పథకాన్ని ప్రవేశపెట్టడం ఎంతో సంతోషకరమైన విషయం అని శాసన సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి రాజోలు నియోజకవర్గంలోని చేనేత కార్మికుల తరపున ఎమ్మెల్యే శ్రీ దేవ వరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. రాజోలు నియోజకవర్గంలో మోరి, అడవిపాలెం, తూర్పుపాలెం ప్రాంతాల్లో చేనేత కార్మికులు అధికంగా ఉన్నారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం చేనేత కార్మికుల పింఛన్‌ను రూ.4000కు పెంచడం కూడా వారికి ఎంతో ఉపశమనం కలిగించే చర్య అని తెలిపారు అలాగే నియోజకవర్గంలో చేనేత కార్మికులకు సంబంధించిన ఇళ్ల స్థలాల సమస్యపై కూడా ఆయన స్పందించారు. 2009లో ఇచ్చిన సుమారు 315 ఇళ్ల స్థలాల పట్టాలు (వి.వి.మెరక 90, నక్కలపర్రు 225) ఇంకా పూర్తిగా ఉపయోగంలోకి రాకపోవడం బాధాకరమని అన్నారు. ప్రధానంగా అప్రోచ్ రోడ్డు సమస్య వల్ల ఇళ్లు నిర్మించుకోలేని పరిస్థితి ఉందని, దీనిపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి ఒక నెలలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అదేవిధంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కూడా పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీసీ యాక్షన్ ప్లాన్ విడుదలైన వెంటనే మలికిపురం, అడవిపాలెం, మోరి ప్రాంతాల్లో ఉన్న కమ్యూనిటీ హాళ్ల పనులను పూర్తి చేయడానికి దృష్టి సారిస్తానని చెప్పారు. చేనేత కార్మికులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని తమ జీవనోపాధిని మరింత మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే దేవా కోరారు. అనంతరం వారికి ఉచిత విద్యుత్ పథకానికి సంబంధిత సర్టిఫికెట్లు అందచేసారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సోదరసోదరీమణులు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఘననివాళి



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, వెంకమ్మచెరువు, గ్రామం నందు బాబు జగ్జీవన్ రావు 119 వ జయంతి సందర్భంగా బాబుజగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేచి బాబు జగ్జీవన్ రావ్ చేసిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ నివాళిఅర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, చెల్లూరి బాలకృష్ణ, ఉందుర్తి దేవానందం, చెల్లూరి వెంకటరమణ, చెల్లూరి బాలు, దార్ల సూర్యారావు, కొడమంచిలి బుజ్జిబాబు, తోత్తరముడి శ్రీనివాసరావు, ఉందుర్తి కృష్ణ. కొల్లి రమేష్, దార్ల యశ్వని,దక్షిత పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన అజెండా

**రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ రాజ్**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** జర్నలిస్టుల సంక్షేమమే ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన అజెండా అని రాష్ట్ర ఉపాధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్,ఏపీ బిజెఎ జిల్లా కార్యవర్గ సమావేశం రావులపాలెం పారా సంస్థ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులను అందరిని సంఘటితపరిచి వారి సంక్షేమానికి సంఘం కృషి చేస్తున్నట్లు చెప్పారు. జర్నలిస్టులకు ఏ సమస్య ఉత్పన్నమైన జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు వృత్తి పరంగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు జర్నలిస్టులు అందరూ ఐక్యమత్యంగా ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గాల వారీగా నూతన కమిటీల నియామకాన్ని చేపట్టాలని జిల్లా కార్యవర్గానికి సూచించారు. ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులను ఆదుకునేందుకు స్థిర నిధిని ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. బి జె ఏ జిల్లా అధ్యక్షులు కదలి రాజు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ వర్తించేలా కృషి చేస్తామని చెప్పారు. సమావేశంలో పలువురు జర్నలిస్టుల సంక్షేమం కోసం జిల్లా కమిటీకి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సమయమంతుల హరి, ఉమ్మడి జిల్లాల మాజీ ప్రధాన కార్యదర్శి బంగారాజు, ఉమ్మడి జిల్లాల మాజీ కోశాధికారి సిహెచ్ వివి సత్యనారాయణ ( బాబి ) ప్రధాన కార్యదర్శి వాకాడ బాబులు, ట్రెజరర్ కదలి సూరిబాబు, ఆకుల సురేష్. ఉపాధ్యక్షులు పి.వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి పరమట భీమా మహేష్, పల్నాటి ప్రసాద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాజధానిగా అమరావతి ఆమోదంపై అంతటా హర్షం

**రామచంద్రపురం మండలం వేగయ్యమ్మ పేటలో కూటమి నాయకుల సంబరాలు**



**రామచంద్రపురం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని లోక్‌సభ, రాజ్యసభలు ఆమోదించిన సందర్భంగా రామచంద్రాపురం మండలంలో గల వేగయమ్మపేట గ్రామంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, వాసంశెట్టి సత్యం ఆదేశాల మేరకు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు ఇళ్ల ముందు ముగ్గులు వేసి దీపాలు వెలిగించి “జై అమరావతి” నినాదాలు చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మద్దిపూడి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ బొమ్ము బాలకృష్ణ, మండల కమిటీ కోశాధికారి గారపాటి జోగారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పితాని వీరభద్ర రావు, గ్రామ కమిటీ సెక్రటరీ మోకన వీర్రాజు, మాజీ ఉపసర్పంచ్ వనుము గోవిందరాజు, బూత్ ఇంచార్జ్‌లు నరాల శ్రీనివాస్, పితాని సూరిబాబు, బొమ్ము రాంబాబు, కత్తుల వెంకటేష్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ



**రామచంద్రపురం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం జగజ్జీవన్ రామ్ చేసిన సేవలను ఎనలేనివని రామచంద్రపురం కూటమి నాయకులు, వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం రూరల్ మండలం చోడవరం గ్రామంలో బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన అతిధులు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం జగజ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రష్వంత్ రాయ్, పార్లమెంట్ కమిటీ సభ్యులు సిర్రా సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్ము లక్ష్మణరావు, రూరల్ టీడీపీ ఇంచార్జ్ శ్రీను బాబు, జనసేన నాయకుడు సిర్రా రాజకుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఘన నివాళి



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా, కాట్రేనికోన మండలంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నందు బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా విద్యుత్ సబ్‌స్టేషన్ నందు బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యుత్ సిబ్బంది ఘన నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఆదివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. చెయ్యేరు, కాట్రేనికోన, కందికుప్ప, పల్లంకుర్రు మొదలైన ప్రాంతాల్లో బాబు జగ్జీవన్ రామ్ చిత్రానికి పూల మాలలు వేసి అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.



# మార్కెట్లో అందుబాటులోకి 5 కేజీల గ్యాస్ సిలిండర్...!




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్యాస్ సిలిండర్ అంటే ఇప్పటి వరకు 14.2 కిలోల ఇంట్లో వాడే సిలిండర్, హోటల్స్, రెస్టారెంట్ల లాంటి వ్యాపారాలకు వాడే 19 కిలోల సిలిండర్ గురించి మనందరికీ తెలుసు. అయితే ఇప్పుడు 5 కిలోల సిలిండర్లు కూడా అందుబాటులోకి వచ్చేశాయి. ఈ మేరకు అన్ని గ్యాస్ కంపెనీలు 5 కేజీల సిలిండర్‌ను ప్రవేశ పెట్టాయి. ఇటీవల గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగిన క్రమంలో కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఇండేన్, భారత్ గ్యాస్, హెచ్ పీ గ్యాస్ కంపెనీలన్నీ ఈ చిన్న సిలిండర్లను మార్కెట్లోకి తెచ్చాయి. అద్దె ఇళ్లల్లో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులు, వలస కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుంది.

**అడ్రస్ అవసరం లేదు...**

ఇప్పటి వరకు గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలంటే అడ్రస్ ప్రూఫ్ అవసరం అయ్యేది. అలాగే అప్లికేషన్ ఫారంలు పూర్తి చేయాల్సి వచ్చేది. అయితే 5 కిలోల గ్యాస్ సిలిండర్ తీసుకోవాలంటే ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ సమర్పించాల్సిన అవసరమే లేదు. కేవలం ఏదైనా గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. మీ సమీపంలోని ఏ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి అయినా అప్పటికప్పుడు దీనిని తీసుకుని వెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రీఫిల్లింగ్‌కు ముందే బుక్ చేసుకుంటే ఇంటికి రావడానికి సమయం పడుతుంది. అదే ఈ చిన్న సిలిండర్‌ను మీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి లేదా సమీపంలోని దుకాణాల్లో సులువుగా రీఫిల్లింగ్ చేసుకోవచ్చు.

**తక్కువ ధరకే....**

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛోటు పేరుతో 5 కేజీల సిలిండర్ లాంచ్ చేసింది. పెట్రెల్ పంపుల్, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, ఇండేన్ పంపిణీదారుల వద్ద దీనిని కొనుగోలు చేయవచ్చు. ఏ నగరంలో అయినా దీనిని వినియోగించుకోవచ్చు. ఇక భారత్ గ్యాస్ మినీ సిలిండర్ అయితే మీ ఇంటి వద్దకే వచ్చేస్తుంది. 1800224344 నెంబర్‌కు కాల్ చేస్తే రెండు గంటల్లోనే మీ ఇంటికి డెలివరీ చేస్తారు . అయితే రూ.25 డెలివరీ ఛార్జీ కట్టాల్సి ఉంటుంది. ఇక హెచ్ పీ గ్యాస్ అప్పు పేరుతో 5 కేజీ ల సిలిండర్ ప్రవేశపెట్టింది. పెట్రోల్ బంక్‌లు, విక్రయ కేంద్రాలు, కిరాణా దుకాణాల్లో దీనిని పొందవచ్చు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

నివాళులర్పించిన కూటమి నాయకులు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ నాయకులు చాట్రా ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ మాజీ జడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చుండ్రు వెంకన్నరావు చౌదరి,టిడిపి కాకినాడ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి దేవు వెంకన్న ముఖ్యఅతిథులుగా హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సి సెల్ నాయకులు చాట్రా ఇమ్మానుయేల్ మాట్లాడుతూ... బలహీన సామాజికవర్గంలో పుట్టి అనేక అవాంతరాలను అధిగమించి ఒకే పార్లమెంట్ నియోజకవర్గం నుండి 50 సంవత్సరాల పాటు ప్రాతినిధ్యం వహించిన ఏకైక నాయకులు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ...చిన్ననాటి నుండి స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ స్వాతంత్ర్యానంతరం తొలి దళిత కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేసి అనేక సంస్కరణలకు కార్యరూపం తీసుకువచ్చిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అటువంటి నాయకుడిని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఎందరో మహానుభావుల ఆశయాలను స్పూర్తిగా తీసుకుని భావిభారత నిర్మాణానికి ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ మాజీ జడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... 1908 ఏప్రిల్ 5న జన్మించిన జగజీవన్ రామ్ భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య పాత్ర పోషించారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఆయనను "బాబూజీ"గా ప్రజలు గౌరవంగా పిలిచేవారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, దేశంలో సామాజిక మార్పుకు పునాది వేసిన మహనీయుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయి చిన్న, సవరపు పాపారావు, చాటర్ జానురత్నం, చింతల కిషోర్, చాపల రవి, ఉందుర్తి ప్రకాశరావు, ఆకుమర్తి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు రక్షణ కల్పించాలి

**దళితులపై దాడులు అరికట్టాలి – కూటమి పాలనలో దళితులపై దాడులు అధికం**

**– మాల మహానాడు ఆధ్వర్యంలో ఆందోళన**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** దళితులపై దాడులు అరికట్టాలని మాల మహానాడు యువజన విభాగం అధ్యక్షుడు ఆరే రాము డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం రాజమహేంద్రవరం రూరల్ కొంతమూరు గ్రామంలోని ఆర్.సీ.ఎం. చర్చి , కొంతమూరు పోలీస్ అవుట్ పోస్ట్ వద్ద మాల మహానాడు యువజన విభాగం అధ్యక్షులు ఆరే రాము ఆధ్వర్యంలో దళితులపై దాడులను అరికట్టాలని కోరుతూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు యువజన విభాగం అధ్యక్షుడు ఆరే రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దళితులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రివర్గంలో కొంతమంది నాయకులు దళితులకు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ఉపసభాపతి రఘురామరాజు ఉండి నియోజకవర్గం ఆకివీడు దళితులపై దాడులు చేయించి తిరిగి దళితుల పైనే కేసులు నమోదు చేశారని అన్నారు. మాల మహానాడు నాయకులు నక్కా రాజబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో దాడులు వేధింపులు అధికమయ్యాయని పేర్కొన్నారు. మన సింహ ప్రాంతంలోని దళితులపై దాడులు జరిగాయని, అలాగే రాజమండ్రి మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసినప్పటికీ ఆయనపై ఫోటోలు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఈ దాడులను వెంటనే అరికట్టాలని కోరారు. దళిత క్రిస్టియన్ల పై సుప్రీంకోర్టు తీర్పు ఆందోళనకరమని అన్నారు. ఎస్సీలలో ఉన్న సిక్కులకు, బౌద్ధులకు వర్తించే రిజర్వేషన్లు దళిత క్రిస్టియన్లకు ఎందుకు వర్తించవని ప్రశ్నించారు. అలాగే అగ్రవర్ణాలలో ఉన్న క్రిస్టియన్లకు అన్ని హక్కులు వర్తిస్తున్నప్పుడు దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తీవ్రంగా ఖండించారు. మాలల పై ఇదే విధమైన దాడులు కొనసాగితే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు తాడేపల్లి రాంబాబు, నాగరాజు,అల్లు జయరాజు, విజ్జన మధు, మడికి ప్రసన్న,గుమ్మడి శివ కుమార్, చాపల అరుణ్ కుమార్,యేసు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు అమానుషం

**రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారి అనుచిత ప్రవర్తనపై తక్షణ చర్యలు తీసుకోవాలి**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో దళితులను అణచివేసే విధానం అమలు చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల సుధాకర్, వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ నక్క సింహాచలం, పార్టీ ఆర్టిఐ నియోజకవర్గం కన్వీనర్ మందపల్లి రవికుమార్ ముమ్మిడివరపు బాపిరాజులు పేర్కొన్నారు. మండపేట వైసిపి కార్యాలయం లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నర్సీపట్నంలో స్పీకర్ పదవిలో ఉంటూ చింతకాయల అయ్యన్నపాత్రుడు దళితునిపై పోలీసుల సమక్షంలో బహిరంగంగా చేయి చేసుకున్న ఘటన ను తీవ్రంగా ఖండించారు. ఇది సాధారణ తప్పు కాదన్నారు. ప్రజల గౌరవాన్ని తుంచే అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఉన్న నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. దళిత సమాజంపై దాడులు, అక్రమ కేసులు, కులమత విభేదాలను రెచ్చగొట్టే విధంగా ఉండటం ఆందోళనకరమన్నారు. ఈ పరిణామాలు చూస్తుంటే కూటమి ప్రభుత్వంలో రాజ్యాంగ బద్ద పదవులలో ఉన్న వారే దళితుల హక్కులను కాలరాస్తున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోందనీ విమర్శించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి దళితుడిపై ఉందన్నారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారే రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రవర్తించడం సమాజానికి అవమానమన్నారు. దళితులపై దాడి చేసిన ఘటనపై ప్రభుత్వం వెంటనే పూర్తి స్థాయి విచారణ జరపాలనీ డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ కోరారు. బాధితుడుకు న్యాయం చేసి రక్షణ కల్పించాలన్నారు.దళితులకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.దళితుల పట్ల ఈ కూటమి ప్రభుత్వానికి ఏ మాత్రమైనా గౌరవం ఉంటే దళితుల పట్ల అవమానకరం గా ప్రవర్తిస్తున్న స్పీకర్ ను బర్తరఫ్ చేయాలన్నారు.దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందనీ హెచ్చరించారు.మండపేటలో ఎస్టి కులానికి చెందిన ప్రముఖ ఎముకుల వైద్యుడు రాము ఆయన హాస్పిటల్ భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వడానికి కమిషనర్ స్థాయి అధికారి ఐదు లక్షల లంచం అడగడం దానిలో భాగంగా 1,50,000 లంచం తీసుకున్నారని డాక్టర్ స్వయంగా మీడియాతో చెప్పడం జరిగింది ఇలాంటి దాడులు ఖండిస్తూ మున్సిపల్ కమిషనర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.దళితులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా తాము నిరంతరం పోరాడుతామన్నారు. సమాజంలో సమానత్వం, గౌరవం నెలకొనే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ సమావేశం లో ఎంపీటీసీ సభ్యులు పలివెల మధు, వైసిపి నాయకులు తవిటికి రత్నకుమార్, కొడమంచిలి భాస్కర్, నాతి పట్టాభి కోణాల సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

# కపిలేశ్వరపురంలో రన్ ఫర్ జీసస్




**కపిలేశ్వరపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కపి లేశ్వరపురం మండలం లో మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నేలటూరు నుండి కపిలేశ్వరపురం వరకు రన్ ఫర్ జీసస్ ర్యాలీ సాగింది. పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ డా జి రూబెన్ మాట్లాడుతూ క్రైస్తవ విశ్వాసుల మధ్య ఐక్యతను చాటడం మరియు దేవుని ప్రేమను, శాంతిని సమాజానికి పంచడం ఈ రన్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రెవ డా కె యేసురత్నం, ఉపాధ్యక్షులు దేవిడ్ రాజు,నానిబాబు, కార్యదర్శి కిరణ్ పాల్, కోశాధికారి కె ఇమ్మానుయేల్, జాయింట్ సెక్రటరి మనేషె, ప్రసాద్ , సునీల్, బర్న్ బాస్,జాన్ రాజా,జీ జే.రాజు, యేసురత్నం, యెషయా, మోషె, అనిల్ అనేకమంది పాస్టరులు,పెద్ద ఎత్తున దైవ సేవకులు పాల్గొన్నారు.

వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల సుధాకర్ ఆధ్వర్యంలో

# బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మండపేట మండలం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏడిద కొత్తపేటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల సుధాకర్ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిలు గా జడ్పిటిసి కురిపూడి భవాని రాంబాబు మాజీ సొసైటీ అధ్యక్షులు రామిశెట్టి శ్రీ హరిబాబు పార్టీగ్రామ పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి అర్జున్ ఎంపీటీసీ సభ్యులు తాతపూడి ఉషా రాజేష్ పార్టీ జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి పుల్లూరు రామకృష్ణ హాజరయ్యారు. బాబు జగజ్జీవన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. సుధాకర్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త బాబు జగజ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా దళిత జాతికి వన్నె తెచ్చే విధంగా అంటరానితనాలు నిర్మూలించడానికి ఆయన చేసిన కృషి ఎనలేదని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాస్తే ఆయన ఆశయ సాధన కోసం ఎనలేని కృషి చేసిన గొప్ప నాయకుడు బాబు జగజీవన్ రావు అన్నారు. కేంద్ర మంత్రిగా సుదీర్ఘంగా పనిచేయడమే కాకుండా భారత్ పాకిస్తాన్ 1971 యుద్ధం జరిగితే అప్పటి రక్షణ శాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు కొనియాడారు. దళిత జాతికి చెందిన ఆయన ఉప ప్రధానిగా కూడా చేశారని వారన్నారు ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగి పైడిమల్ల బ్రహ్మయ్య , సిద్ధాంతపు వీర్రాజు మాస్టారు, దళిత నాయకులు పైడిమల్ల రాజు, పల్లెటి నాగేశ్వరరావు, లంక రాణా నూటికి రాజేష్, ఖండవల్లి వీర్రాజు, గెద్దం అజయ్ మందపల్లి ప్రసాద్, పల్లెటి వినోదు ,తాతపూడి వెంకట్రావు, లంక చంద్రబాబు నాయుడు, గద్దం ప్రవీణ్, ఖండవిల్లి నవ్యతేజ, ఉండ్రాజవరపు రాముడు, గాలికి కార్తీక్, పలివేల చిన్న, పైడిమల లక్ష్మణ్ , పలివెల అజయ్, మందపల్లి అఖిల, చంద్రమల్ల ఏమోస్, కొండవల్లి చిన్న రాజు, మంద పల్లి అనిల్, దళిత నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో మన ఊరు.. మన జెండా

**బీజేపీ సీనియర్ నాయకులు కొల్లా శ్రీనివాస్**



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి యన్ మాధవ్ పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సూచనలతో ఈరోజు మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ కార్యకర్తల ఇంటిపై బీజేపీ జెండా ఎగురవేయడం జరిగిందని బీజేపీ కాకినాడ జిల్లా పూర్వ కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ తెలిపారు. ఏప్రిల్ 6 బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాలు ఆవిష్కరణ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా జెండా స్తూపాన్ని జియో ట్యాగ్ చేసి, క్యూ ఆర్ కోడ్ అమర్చుతున్నామని, కోడ్ ద్వారా ఆ గ్రామానికి వచ్చిన కేంద్ర ప్రభుత్వ నిధుల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. 1980 ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పేయి,అద్వానీ స్థాపించిన పార్టీ నేటికి 46 సంవత్సరాలు అవుతుందని, ఏకాత్మ మానవతా వాదం, అంత్యోదయ సిద్ధాంతంతో కేంద్రంలో ప్రధాని మోదీ సర్కారు పని చేస్తుందని అన్నారు. ప్రతి కార్యకర్త ఇంటిపై పార్టీ జెండాను ఎగురవేసి గౌరవాన్ని, నిబద్దతను చాటాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఏప్రిల్ 6న జరిగే బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.

# క్రైస్తవులందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు

**- సమాధులపై కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** యేసుక్రీస్తు పునరుద్ధాన ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక స్వామి థియేటర్ సమీపంలోని ఉన్న సమాధుల తోటలో జరిగిన కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రార్థించారు. పలువురు నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# పురుషోత్తపట్నంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో మాజీ ఉప ప్రధాని, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ 118 వ వేడుకలు జగ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతికి సామాజిక న్యాయానికి చేసిన కృషిని గూర్చి నాయకులు గుర్తు చేసుకుంటూ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి అందరికీ స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు, జగ్జీవన్ రామ్ యూత్ పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలో పాల్గొన్న

# ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో జగ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ పాల్గొన్నారు.పేద బడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ గొప్పతనంపై పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ యూత్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పట్టాలు అందుకున్న చిన్నారులు

**ఎంపీఎస్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు**




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పట్టణంలో గల ఎంపిఎస్ విద్యా సంస్థలలో నిర్వహించే ప్రతి కార్యక్రమంను ఒక పండగలా నిర్వహించే క్రమంలో నేడు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు వారి కఠోర శ్రమ, అంకితభావానికి గుర్తింపుగా అలాగే భవిష్యత్తులో కొత్త అధ్యాయానికి నాందిగా డిగ్రీ పూర్తిచేసిన అనంతరం ఆయా యూనివర్సిటీల్లో స్టూడెంట్స్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి పట్టాలు ప్రధానం చేస్తారు. అప్పుడు తీయించుకున్న ఫోటోలు భద్రపర్చుకోవడం ప్రతీ ఒక్కరి జీవితంలో ఒక మధుర అనుభూతిగా ఉండేది. కాలానుగుణంగా ఈ ఫోటోలు కనుమరుగైపోయాయి. ఈ నేపథ్యంలో విభిన్న దృక్పథంతో మండపేట పబ్లిక్ స్కూల్ చిన్నారులను పట్టభద్రుల వస్త్రాలంకరణ చేసి ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం నిర్వహించారు. కిండర్ గార్టెన్ విద్యను ముగించి ప్రాథమికవిద్యలో అడుగుపెడుతున్న యుకెజి విద్యార్థులందరికీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసారు. ఎంపీఎస్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో బుడతలు టోపీలు పెట్టి గ్రాడ్యుయేట్ దుస్తులను ధరించి ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపిఎస్ స్కూల్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ వల్లూరి చిన్నారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఏ రంగంలో అయినా నిష్ణాతులు కావాలంటే పునాది ఎల్ కె జీ, యు.కె.జి స్థాయిలోనే పడుతుందన్నారు. సాధారణ స్థాయి విద్యార్థులను ఉత్తమశ్రేణిలో తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం ప్రాథమిక విద్యలో రాటుదేలితేనే ఉన్నత విద్యాభ్యాసం తేలికవుతుందని అన్నారు. యు.కె.జి. విద్యను ముగించుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ ను వారి తల్లిదండ్రుల చే అందజేశారు. అనంతరం విద్యార్థుల నృత్యప్రదర్శన తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

దేశ రాజకీయాలలో బాబు జగజ్జీవన్ రామ్

# విశిష్ట స్థానం సంపాందించారు

**రాయవరంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు**

**దళితవాడ అభివృద్ధికి సహకరించిన దాతలకు సత్కారం**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో దళితవాడలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ కేంద్ర మంత్రి బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉండవల్లి రాంబాబు, వాలంటరీ బ్లడ్ అండ్ ఐ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెలగల ఫణికృష్ణారెడ్డి, బీసీ సెల్ నాయకులు దొంతంశెట్టి బాలకేదారేశ్వరుడు (బాల) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రారంభంలో దళితవాడ పెద్దలతో కలిసి అతిథులు బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం కూడా దేశ రాజకీయాలలో విశిష్ట స్థానం సంపాదించారని తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో పలు శాఖలకు మంత్రిగా పనిచేసి దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించిన మహానేతగా ఆయనను కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం దళితవాడ అభివృద్ధికి కృషి చేసిన వెలగల ఫణికృష్ణారెడ్డి, దొంతంశెట్టి బాలలను దళితవాడ పెద్దలు, యువకులు కలిసి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సత్కారం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రమల్ల రామకృష్ణ, వార్డ్ సభ్యుడు లంక చందర్రావు, దళితవాడ పెద్దలు మందపల్లి నగేష్, చంద్రమల్ల యాకోబు, ముత్యాల సుబ్రహ్మణ్యం స్థానిక యువకులు సునీల్, రవి, చిట్టిబాబు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల జీవితాలతో మార్పు తీసుకొచ్చిన

# నిజమైన నాయకుడు జగ్జీవన్ రామ్

- బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి - ప్రజల జీవితాలతో మార్పు తీసుకొచ్చేవాడే నిజమైన నాయకుడు
- ఘనంగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు - పేద మహిళలకు చీరలు పంపిణీ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. ఏప్రిల్ 5 మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దొండపాటి కృష్ణాఫర్ మాదిగ ఆధ్వర్యంలో కో - కన్వీనర్ అనపర్తి సురేంద్రబాబు మాదిగ పర్యవేక్షణలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు చర్చిపేట చర్చి గేట్ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ వేడుకలకు అధికారులు కోటమ్మ నాయకులు హాజరయ్యారని వివరించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక వేత్తగా రాజకీయ నాయకుడిగా బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. ఆయన కేంద్ర మంత్రిగా కార్మిక కర్షకుల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.వేడుకలో ఈ సందర్భంగా 100 మంది మహిళలకు చీరాల పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, విగ్రహదాత రెడ్డి మణేశ్వర రావు, దొండపాటి సుధాకర్, యార్లగడ్డ అశోక్, ఖండవల్లి లక్ష్మి,ఆకుమర్తి చిన్న మాదిగ,గొట్టిముక్కల అజయ్ బాబు,జార్జి ఆంటోనీ, పెందుర్తి సునీల్, ముప్పిడి రాజు,తగరం సురేష్,బోయినపల్లి సుందరయ్య,బేతాల వెంకటేశ్వరరావు, తుత్తరపూడి రమణ, మల్లవరపు కృపారావు, దొండపాటి నాగరాజు, పలివెల రాజు, అనపర్తి రాజేష్, బొడ్డపాటి సూరి, దొండపాటి పండు, బొల్లిపో సుధ, రెళ్ళ అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను అమలు చేయించిన

# నేత బాబూ జగజ్జీవన్ రామ్

ఆయన జీవితం భావితరాలకు పాఠ్యాంశంగా అందించాలి - ఘనంగా బాబూ జగజీవన్ రామ్ 118వ జయంతి ఘన నివాళి అర్పించిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మేడపాటి షర్మిల రెడ్డి, వాసంశెట్టి గంగాధర్





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ్యాంగ హక్కులను తూచా తప్పకుండా అమలు చేయించిన ఆదర్శ నేత బాబూ జగజీవన్ రామ్ అని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ బాబు జగజీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆదివారం స్థానిక 31వ డివిజన్ ఇంచార్జ్ కాటం ప్రియాంక, ఎస్సీ సెల్ వైఎస్ఆర్సీపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కాటం రజనీకాంత్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగజీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి,వైఎస్ఆర్సీపి సీనియర్ నాయకులు వాసంశెట్టి గంగాధర్,దాసి వెంకట్రావు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మేడపాటి షర్మిలారెడ్డి, వాసంశెట్టి గంగాధర్, తిరగటి దుర్గ, సప్పా ఆదినారాయణ, కాటం ప్రియాంక, కాటం రజనీకాంత్, బిల్డర్ చిన్న, వట్టికూటి కృష్ణవేణి తదితరులు డాక్టర్ బాబూ జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ దేశ ఉప ప్రధానిగా, రైల్వే, వ్యవసాయ శాఖ కేంద్ర మంత్రులుగాను, ఎన్నో పదవులు చేసి ఆ పదవులకే వన్నె తెచ్చే విధంగా దేశానికి సేవలు అందించారన్నారు. ఆయన జీవితం భావితరాలకు ఒక పాఠ్యాంశంగా అందించాలని చెప్పారు. ఆదర్శవంతంగా పనిచేసి అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కులను, రిజర్వేషన్లను సక్రమంగా అందే విధంగా కృషి చేశారన్నారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా పని చేసిన డాక్టర్ బాబు జగజీవన్ రామ్ దేశానికి ఆదర్శవంతమైన సేవలు అందించారని అన్నారు. ఆయన జీవితాన్ని పాఠ్యాంశంగా భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశానికి చిరస్మరణీయమైన సేవలు అందించారని, అందుకే బాబు జగజీవన్ రామ్ చిరస్మరణీయులన్నా రు.నాయకులు వాసంశెట్టి గంగాధర్, దాసి వెంకట్రావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వట్టికూటి కృష్ణవేణి,దాది శంకర్,బిల్డర్ చిన్న,తిరగాటి దుర్గ,సప్పా అది నారాయణ, వంకాయల సత్తిబాబు, సంజయ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల సాధికారతకు

# జగజ్జీవన్ రామ్ కృషి అమూల్యం

**బాబు జగజ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం**

**డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలోని జాంపేట చర్చి గేట్ వద్ద ఆదివారం డా.బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, బహుజనులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డా.బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం గౌరవ కరమని తెలిపారు. సమాజంలో అసమానతలను ఎదుర్కొంటూ ఎదిగిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషిని ఆదర్శంగా తీసుకుని సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలో వాడవాడలా జయంతి వేడుకలను పండుగలా నిర్వహించడం ఆనందకరమన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ జీవితం, ఆయన తీసుకున్న నిర్ణయాలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదపడ్డాయని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అన్నారు. ఎంఎల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుల్లో బాబు జగజ్జీవన్ రామ్ ఒకరని పేర్కొన్నారు. దేశానికి సంక్షోభ సమయాల్లో ఆయన ఇచ్చిన మార్గదర్శకత ఎంతో ఉపయోగపడిందని, ఆయన సేవలను తరతరాలకు తెలియ జేయడం మన బాధ్యత అన్నారు. జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల సాధికారత కోసం బాబు జగజ్జీవన్ రామ్ చేసిన కృషి అమూల్యమని, ఆయన చూపిన మార్గంలోనే సమాన అవకాశాల సమాజం నిర్మాణం సాధ్యమని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన చివరి వ్యక్తికి చేరినప్పుడే బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలకు నిజమైన నివాళి అవుతుందని, అందుకు అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ సందీప్,దొండపాటి క్రిస్టఫర్,అనపర్తి సురేంద్ర, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, బహుజన సంఘాల నాయకులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాబు జగజ్జీవన్ రామ్‌కి

# రౌతు ఘన నివాళులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వతంత్ర సమర యోధులు బాబు జగజ్జీవన రామ్ జయంతి సందర్భంగా 13వ డివిజన్ ఎసివై కాలనీలో జరిగింది. బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి మాజీ శాసనసభ్యులు, మాజీ రూడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం బాబు జగజ్జీవన్ రామ్ సేవాసమితి అధ్యక్షులు శ్రీమంతుల రమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రౌతు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ పేద బడుగు బలహీనవర్గాల వారి జీవితాలు బాగుండాలని అది విద్య తోనే సాధించగలమని భావితరాలు అపుడు బాగుంటాయని ఆనాడే అలోచించి ఆ దిశగా కృషి చేశారని అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు.అనంతరం పేద మహిళకు రౌతు చేతుల మీదుగా చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి మార్తి నాగేశ్వరరావు,పెంకే సురేష్ సుల్తాన్, వీర్రాజు,వార్డ్ పెద్దలు ప్రసాద్,రాజు, కొండబాబు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్ష పై పోరాటం చేసిన

# మహనీయులు జగజ్జీవన్ రామ్

**కార్మికుల హక్కుల కొరకు పోరాటంతో కార్మికులకు ఎంతో మేలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివారం ఉదయం స్థానిక చర్చి గేట్ మేదరపేట వద్ద గల బాబూ జగజీవన్ రామ్ 118వ జయంతి రాజమండ్రి అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబూ జగజీవన్ రామ్ విగ్రహానికి రాజమండ్రి పార్లమెంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ టికే విశ్వేశ్వరరెడ్డి, అర్బన్ అధ్యక్షుడు బాలేపల్లి మురళి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టికే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమర యోధులలో జగజీవన్ రామ్ ఒకరని వీరు కేంద్ర కార్మికశాఖ మంత్రిగా కార్మికుల హక్కుల కొరకు పోరాటం చేయడం ద్వారా కార్మికులకు ఎంతో మేలు చేసారని, కార్మిక సోదరులు వారిని నిరంతరం గుర్తు చేసుకోవాలని అన్నారు. బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ, భారత్ దేశానికీ ఉప ప్రధానిగా, ఇందిరా గాంధీ హయాంలో దేశ కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రిగా పనిచేసిన బాబూ జగజీవన్ రామ్ ప్రముఖ స్వాతంత్ర సమర యోధులుగా, కుల వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు బాబూ జగజీవన్ రామ్ అని అయన కార్మిక లోకానికి నిత్య స్మరనీయులు అని ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి సిందియారాణి, డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్, బీసీ సెల్ అధ్యక్షులు తాడి సూరి బాబూ,చంద్రకళ, తదితరులు నివాళులర్పించారు.

ఈస్టర్ ప్రతి హృదయంలో

# వికసించిన ప్రేమ పరిమళం

**ఈనెల 28,29,30 తేదీలలో యేసయ్య రక్షణ సువార్త ఆశీర్వాద పండుగలు గోడ పత్రిక ఆవిష్కరణ అందరూ పాల్గొని దేవుని ఆశీర్వాదం పొందండి**



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం మండలం సూర్యారావు పేట గ్రామంలో పెంతెకొస్తు డివైన్ వర్షిప్ సెంటర్ వ్యవస్థాపకులు జి.యేసురత్నం ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈస్టర్ ప్రతి హృదయంలో వికసించిన ప్రేమ పరిమళం..సమాధి తలుపులు తెరిచి దివ్యవర్చ్ స్సుతో క్రీస్తు నిలిచిన రోజు ప్రతి హృదయములో క్రీస్తు ప్రేమ సందేశం మారుమోగుతున్న సమయం నేటి దినాన్ని ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఈస్టర్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని, మరణాన్ని జయించి తిరిగి లేచిన యేసుక్రీస్తు మహాత్మ్య న్నీ కీర్తిస్తూ భక్తి పరవశంతో ప్రార్థనలు చేపట్టారు.మరణపు మెడలు వంచి మరణ భయం నుంచి మనిషిని విడిపించడానికి ఏసుక్రీస్తు పునరుత్థానుడయ్యాడు.ప్రస్తుతం యేరూషలేములోని యేసు ఖాళీ సమాధి క్రీస్తు పునరుత్తానికి నిలువెత్తు సాక్ష్యముగా నిలిచింది. మహిమాన్వితమైన ఆ చారిత్రిక సంఘటన మనిషికి నిరీక్షణ అపరమితమైన ధైర్యాన్ని , నిబ్బరాన్ని ప్రసాదించింది.శుభ శుక్రవారం రోజున క్రీస్తు సిలువపై మరణించిన తర్వాత ఆ సాయంత్రం శిలువ మీద నుండి కిందకు దించి అరిమతయియి యోసేపు అనే ధనికుని సమాధి లో ఉంచారు. వాస్తవానికి యోసేపు పిలాతు దగ్గరికి వెళ్లి యేసు దేహాన్ని తనకిమ్మని అడిగాడు యోసేపు ప్రఖ్యాతిగాంచిన సన్ హేడ్రిన్ సభ్యుడు కనుక పిలాతు అతను విన్నపాన్ని మన్నించి క్రీస్తు దేహాన్ని అప్పగించాడు వాస్తవానికి యోసేపు తన కొరకు తొలిపించుకున్న రాతి సమాధిలో క్రీస్తు ప్రభువును సమాధి చేసేను. యేసు ఆ సమాధి నుండి పునరుత్థానమాయెను దీనిని ప్రజలందరూ ఈస్టర్ పండుగ జరుపుకుంటున్నారు. పండుగ అనంతరం ఈనెల 28,29,30 తారీఖులలో జరగబోయే యేసయ్య రక్షణ సువార్త ఆశీర్వాద పండుగలు వాల్ పోస్టర్లను దైవారాధన మందిర వ్యవస్థాపకులు జి.యేసురత్నం చేతుల మీదుగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో దైవజనులు జి.సుధాకర్ పాల్,జి.జోసెఫ్ ఫ్రాన్సిస్,సుగుణ,సునీత పాల్, జోయిస్ సంఘ విశ్వాసులు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబిసి మహిళా సబ్ కోటాపై అన్ని పార్టీలు మౌనం వీడాలి

**- బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళల సమావేశం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు పిలుపుమేరకు స్థానిక రాజేంద్ర నగర్‌లోని సంఘ ఉభయ గోదావరి జిల్లాల కన్వీనర్ కడలీ వీర వెంకట సత్యనారాయణ (కేకే) కార్యాలయంలో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం మహిళా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తూర్పుగోదావరి జిల్లా జిల్లా అధ్యక్షులు ముచ్చకర్ల సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి కేంద్రం 2029 నుండే అమలు జరపాలనుకోవడాన్ని స్వాగతిస్తున్నామని కానీ మూడు దశాబ్దాలుగా ఓబీసీ సంఘాలు పోరాడుతున్న ఓబీసీ మహిళలు ఉప కోట గురించి నోరెత్తకుండా అన్ని పార్టీలు మౌనం వహించడం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు.కేంద్రం ఓబిసి మహిళలకు సబ్ కోటా తేల్చకుండా మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయడాన్ని అన్ని జాతీయ ఓబీసీ సంఘాలతో పాటు మొత్తం ఓబీసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకరిస్తుందన్నారు.విశిష్ట అతిధులు కడలీ వీర వెంకట సత్యనారాయణ (కేకే), జిల్లా గౌరవ అధ్యక్షులు దొమ్మేటి సోమశంకర్ రావు పలువురు మాట్లాడుతూ తాను ఓబీసీనేనన్న ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోనీ కేంద్ర ఎన్డీఏ కూటమి గాని, అణగారిన వర్గాల ముఖ్యంగా ఓబీసీల అభ్యున్నతికే మా లక్ష్యం అని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈ మహిళా రిజర్వేషన్లు ఓబీసీలో ఓబిసి మహిళల సబ్ కోటా గురించి ఎందుకు మాట్లాడటం లేదో ఓబీసీలు పట్ల వారికున్న చిత్తశుద్ధి ఏ పాటిదో తేల్చాలన్నారు. పలువురు మహిళలు మాట్లాడుతూ ఓబిసి మహిళలకు సబ్ కోట చట్ట సవరణలను ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే చేసి 2029 నుండే నూతన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని భారత ప్రభుత్వానికి, పార్లమెంటుకు, మొత్తం రాజకీయ వ్యవస్థకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ వి వి సత్యనారాయణ, బొక్కం సింహాచలం, విన్నకోట మోహన్ జి, పల్లి సుజాత, కే.వాణి, రాజనాదేవి, టి శ్రీదేవి, ఎన్ అప్పయ్యమ్మ, వి దుర్గాభవాని, ఆకుల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**పేదల ఆశాజ్యోతి జగజ్జీవన్ రామ్ : రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అణగారిన వర్గాల అభ్యు న్నతికి పాటుపడిన మహ నీయుడు, పేదల ఆశా జ్యోతి మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ అని రాజానగరం మాజీ ఎమ్మె ల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. సీతానగరం మండలం ఇనుగంటి వారి పేట, మిర్తిపాడు గ్రామాల్లో నిర్వహించిన బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొ న్నారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.స్థానిక వైఎస్ఆ ర్సిపి నాయకులు, దళిత సంఘాల నాయకులు, మహిళలు మేళ తాళాలతో రాజాకు ఘన స్వాగతం పలికారు.దారి వెంబడి పూలు జల్లుకుంటూ సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మహనీ యుడు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో తనను భాగస్వామ్యాని చేయడం ఆనందంగా ఉందన్నారు. దేశంలో అనేక సంస్కరణ ద్వారా పేద ప్రజలకు మేలు చేకూర్చిన మహోన్నత వ్యక్తి జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగాలనిపిలుపునిచ్చారు. జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రాజా కేక్ కట్ చేశారు. గ్రామంలో పేదలకు అన్నదానం చేశారు. రాజా కొద్దిసేపు పేదలకు భోజనం వడ్డించారు. మిర్తిపాడులో జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజా చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలల

# ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు స్వచ్ఛభారత్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఎన్.ఎస్.ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లచే సరస్వతీ ఘాట్లో ఉదయం వరకు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రాంతంలో ఉన్న వాలంటీర్లు ప్లాస్టిక్‌ని ఏరివేసి వ్యర్థ పదార్థాలను తొలగించి,సరస్వతి ఘాట్లో ప్రాంగణాన్ని శుభ్రం చేశారు.రాజమండ్రి ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ఆధ్వర్యంలో, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి.వి.ఎస్.నాగేశ్వరరావు, డాక్టర్ బి.హెచ్.వి.రమాదేవి, పోలుకొండసాయి,బేటి విమల,అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.వారానికి మూడు సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్‌ని ప్రిన్సిపాల్స్ లక్ష్మీ సరోజ, ఎస్.కె.ఎన్.రెహమాన్, ఎమ్.చంద్ర శేఖర్, డి.రామకృష్ణ, శ్రీరామ్‌లు అభినందించారు.




# నేచురల్ స్టార్‌కు ఇష్టమైన హీరోయిన్..

## అందంలో ఆమెను కొట్టేవారు లేరట

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ జోష్ లో ఉన్నాడు నాని. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే మరో వైపు నిర్మాతగానూ రాణిస్తున్నాడు నాని. వాల్ పోస్టర్ బ్యానర్ లో సినిమాలు నిర్మిస్తున్నారు నాని. ఇటీవలే కోర్ట్ సినిమాను నిర్మించి మంచి విజయాన్ని అందుకున్నాడు. చిన్న సినిమాగా వచ్చిన కోర్ట్ మూవీ భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఇక ఇప్పుడు నాని హీరోగా ప్యారడైజ్ సినిమా రిలీజ్ కు రెడీగా ఉంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్యారడైజ్ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో నాని డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పాటలు, పోస్టర్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గతంలో శ్రీకాంత్, నాని కాంబినేషన్ లో వచ్చిన దసరా సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరూ కలిసి మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. గతంలో నాని మాట్లాడుతూ.. నాకు శ్రీదేవి అంటే చాలా ఇష్టం అని తెలిపాడు నాని. శ్రీదేవిని నేను ఎంతగానో ఆరాధించా.. శ్రీదేవి, వెంకటేష్ నటించిన క్షణక్షణం సినిమా ఎన్ని సార్లు చూశానో లెక్కేలేదు అన్నారు నాని. లక్షసార్లు చూసినా మళ్లీ చూడాలనిపించే సినిమా అది. అసలు శ్రీదేవి అంత అందంగా ఉన్నారో ఇప్పటికీ నాకు అర్థంకావడం లేదు.. ఆ సినిమాకే శ్రీదేవి అందం తీసుకొచ్చారు అని అన్నారు.



'డెకాయిట్' ఈవెంట్‌లో మెరిసిన

# ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా?

ఆ స్టార్ హీరో మేన కోడలు.. అలాగే..

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ హీరో అడివి శేష్ నటించిన లేటెస్ట్ సినిమా డెకాయిట్. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది. సినిమా ప్రమోషన్లలో భాగంగా శనివారం (ఏప్రిల్04) ఈ మూవీ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. హిట్ 2 తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న హీరో అడివి శేష్ ఇప్పుడు డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. షానీల్ డియో తెరకెక్కించిన ఈ లవ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీలో మృణాళ్ ఠాకూర్ హీరోయిన్ గా నటించింది. ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తోన్న ఈ సినిమా ఎట్టకేలకు ఏప్రిల్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. దీంతో చిత్ర బృందం ప్రమోషన్లు గట్టిగానే చేస్తోంది. ఈ నేపథ్యంలో శనివారం (ఏప్రిల్ 04) డెకాయిల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు మేకర్స్. ఈ వేడుకకు అడివి శేష్, మృణాళ్ ఠాకూర్ తో పాటు చిత్ర బృందమంతా హాజరైంది. అయితే ఈ వేడుకలో ఓ బొద్దుగుమ్మ కూడా తళుక్కుమంది. చక్కని చీరకట్టులో అందరి దృష్టిని ఆకర్షించింది. డెకాయిట్ సినిమాలో ఈ బ్యూటీ కూడా ఒక పవర్ ఫుల్ పాత్రలో నటిస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా ట్రెండ్ అవుతోన్న ఈ బొద్దుగుమ్మ మరెవరో కాదు బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ హీరో ఆమిర్ ఖాన్ మేనకోడలు జేయన్ మేరీ ఖాన్. ప్రముఖ దర్శకుడు మన్సూర్ ఖాన్ కూతురైన ఆమె ఇప్పటికే హిందీ చిత్ర పరిశ్రమలో నటిగా రాణిస్తోంది. ఇప్పుడు డెకాయిట్ సినిమాతో తెలుగు ఆడియెన్స్‌ను పలకరించనుంది. కపూర్ అండ్ సన్స్, సీక్రెట్ సూపర్ స్టార్ సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసింది జేయన్ మేరీ ఖాన్ . ఆ తర్వాత నెట్‌ఫ్లిక్స్ రూపొందించిన మిస్ సీరియల్ కిల్లర్ సినిమాతో నటిగా పరిచయమైంది. దీని తర్వాత ఫీల్స్ లైక్ ఇష్క్ వెబ్ సిరీస్‌లోనూ తళుక్కుమందీ అందాల తార. వీటితో పాటు ఓ మై డార్లింగ్, మేడ్ ఇన్ హెవెన్, ఇల్లీగల్: జస్టిస్ అవుట్ ఆఫ్ ఆర్డర్ వంటి సినిమాలు, వెబ్ సిరీసుల్లోనూ వివిధ పాత్రలు పోషించింది జేయన్ మేరీ ఖాన్. బాలీవుడ్ లో నటిగా బిజీ బిజీగా ఉంటోన్న ఆమె ఇప్పుడు డెకాయిట్ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ లో మేరీ ఖాన్‌కు సంబంధించిన స్టిల్స్ బాగా హైలెట్ అయ్యాయి.



# చెన్నై హ్యాట్రిక్ ఓటమి.. అగ్రస్థానానికి ఆర్సీబీ

క్రీడా వాయిస్

ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) వరుసగా మూడో ఓటమిని చవిచూసింది. ఆర్‌సిబి తరఫున, టిమ్ డేవిడ్ 25 బంతుల్లో 8 సిక్సర్లతో 70 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) వరుసగా మూడో ఓటమిని చవిచూసింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) చేతిలో 43 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఆదివారం జరిగిన రెండో మ్యాచ్‌లో, టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న ఆర్‌సీబీ, ఈ సీజన్‌లో తమ అత్యుత్తమ స్కోరైన 250 పరుగులు చేసింది. సీఎస్‌కే కేవలం 207 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆర్‌సిబి తరఫున, టిమ్ డేవిడ్ 25 బంతుల్లో 8 సిక్సర్లతో 70



పరుగులు చేశాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ 48, ఫిల్ సాల్ట్ 46, విరాట్ కోహ్లీ 28, దేవదత్ పడిక్కల్ 50 పరుగులు చేశారు. భువనేశ్వర్ కుమార్ 3 వికెట్లు పడగొట్టాడు. జాకబ్ డఫీ కృనాల్ పాండ్యా చెరో 2 వికెట్లు తీసుకున్నారు. భువి ఐపీఎల్‌లో 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు.

సీఎస్కే తరఫున ప్రశాంత్ వీర్ 43, జేమీ ఓవర్టన్ 37 పరుగులు చేశారు. ఓవర్టన్, అన్షుల్ కంబోజ్, శివమ్ దూబే తలా ఒక వికెట్ తీసుకున్నారు. ఈ జట్టు అంతకుముందు రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ చేతిలో ఓడిపోయింది. ఇదిలా ఉండగా, బెంగళూరు తమ తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించింది.



రోహిత్ భారీ రికార్డును బద్దలు కొట్టిన

# విరాట్ కోహ్లా.. అదేంటంటే?

ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన బ్యాట్స్‌మెన్ అయిన విరాట్ కోహ్లీ మరో కీలక రికార్డును సాధించాడు. ఈసారి, అతను ఒక ప్రత్యేక జాబితాలో రోహిత్ శర్మను అధిగమించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌పై అతను ఈ ఘనతను సాధించాడు. ఐపీఎల్ 2026లోని 11వ మ్యాచ్‌లో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ చెన్నై సూపర్ కింగ్స్‌పై చిన్న ఇన్నింగ్స్ ఆడినా.. రికార్డు మాత్రం సృష్టించాడు. ఈ మ్యాచ్ సందర్భంగా, అతను రోహిత్ శర్మ పేరిట ఉన్న చిరకాల రికార్డును బద్దలు కొట్టాడు. విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్‌లో 18 బంతులు ఎదుర్కొని 28 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో రెండు ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. అయితే, అన్షుల్ కంబోజ్ వేసిన అద్భుతమైన బంతికి అతను క్యాచ్ అవుట్ అయ్యాడు. విరాట్ కోహ్లీ ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మను అధిగమించి, ఐపీఎల్‌లో ఒకే జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కూడా అతను నిలిచాడు. విరాట్ కోహ్లీ చెన్నై సూపర్ కింగ్స్‌పై 36 మ్యాచ్‌లలో 1174 పరుగులు సాధించి, ఒకే జట్టుపై అత్యధిక పరుగుల రికార్డును నెలకొల్పాడు. ఈ కాలంలో కోహ్లీ 10 అర్ధశతకాలు కూడా సాధించాడు. విరాట్‌కు ముందు ఈ రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉండేది. రోహిత్ శర్మ కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 36 మ్యాచ్‌లలో ఒక సెంచరీ, ఏడు హాఫ్ సెంచరీలతో సహా 1,161 పరుగులు సాధించాడు. అయితే, ఇప్పుడు విరాట్ అతడిని అధిగమించాడు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com